


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 60, పేజీలు - 08

ఆదివారం, ఆగస్టు 3, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## రాహుల్‌ను ప్రధానిని చేస్తాం

# మోదీని దించి చూపిస్తాం

### - ఢిల్లీ కాంక్లేవ్‌లో రేవంత్




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రాహుల్ గాంధీ భారత ప్రధాని చేయాలన్న లక్ష్యంతో, ఈ దేశాన్ని సామాజిక న్యాయ మార్గంలో నడిపించాలన్న సంకల్పంతో, మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన అనువల్ లీగల్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

### గెలిచినా ఓడినా ప్రజల కోసం పోరాడే పార్టీ కాంగ్రెస్

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రారంభమైన పార్టీ కాంగ్రెస్ ఈరోజు ఈ దేశంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇతర అన్ని రాజకీయ పార్టీలు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాతే ప్రారంభమయ్యాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం దేశానికి



స్వాతంత్ర్యం తీసుకురావడానికి ప్రారంభమైన పార్టీ. ఈ దేశానికి స్వాతంత్ర్యం అందించిన పార్టీ కాంగ్రెస్. ఇతర రాజకీయ పార్టీలలా కాదు. ఇతర రాజకీయ పార్టీలు ఎన్నికలొస్తే పోటీ చేయడం, గెలిస్తే పదవిలో కూర్చోవడం, ఓడిపోతే ఇంట్లో కూర్చోవడం అలవాటైపోయిందన్నారు. బీజేపీ నుంచి మొదలుకొని చాలా విపక్ష పార్టీలు ఇలాగే వ్యవహరిస్తున్నాయి. ఓడిపోయాక ప్రజల మధ్యకు రావడం లేదు గెలిచినప్పుడే కనిపిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం నిత్యం ప్రజల మధ్య ఉండి, ప్రజల కోసం పని చేసే రాజకీయ పార్టీగా నిలుస్తోందన్నారు.

### రిజర్వేషన్లు రద్దు చేయాలని మోదీ ప్రయత్నం

ఈ రోజు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ రిజర్వేషన్లు రద్దు చేయాలనే ప్రయత్నం చేస్తోంది. గత 11 ఏళ్లుగా సామాజిక న్యాయం గురించి కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించలేదన్నారు. కొందరు బీజేపీ నాయకులు తరచూ మాట్లాడుతుంటారు. "కాంగ్రెస్ పార్టీ చేసిందేమిటి?" నేను ఈ బీజేపీ నాయకులకు గుర్తు చేయాలనుకుంటున్నా కాంగ్రెస్ పార్టీ పోరాటం ద్వారానే 41

2లో..

## స్వదేశీ వస్తువులే కొనుగోలు చేద్దాం

### - ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు వేసిన సమయంలో ప్రధాని మంత్రి నరేంద్రమోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత రైతులు, చిన్న తరహా పరిశ్రమలు , యువత సంక్షేమాన్ని ప్రభుత్వం తన ప్రధాన ప్రాధాన్యతగా భావిస్తుందని స్పష్టం చేశారు. వారణాసిలో జరిగిన ఒక బహిరంగ సభలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అస్థిర వాతావరణంలో భారతదేశం తన ఆర్థిక ప్రయోజనాల పట్ల జాగ్రత్తగా

2లో..

## రాహుల్ గాంధీ అణుబాంబుకు

# రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్

### - వాటిని వెంటనే పేల్చాలని ఎద్దేవా



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఓటర్ల విషయంలో అణుబాంబు పేలుస్తామన్న లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్ ఇచ్చారు. అణుబాంబు ఉందని రాహుల్ గాంధీ చెబుతున్నారని, దానిని వెంటనే పేల్చాలని ఆయన ఎద్దేవా చేశారు. అది పేలే సమయంలో దాని వల్ల తనకు హాని కలగకుండా చూసుకోవాలని

2లో..

# ఏపీలో జాతీయ రహదారులకు శంకుస్థాపనలు

### - అభివృద్ధిలో దూసుకెళ్తున్నారని గడ్కరీ ప్రశంసలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పర్యటించారు. 29 జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన , ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రాజెక్టులు మొత్తం 272 కిలోమీటర్ల విస్తీర్ణంలో రూ.5,233 కోట్ల విలువతో చేపట్టారు. మదనపల్లె-పీలేరు జాతీయ రహదారి, కర్నూలు-మండ్లెం జాతీయ రహదారుల పనుల పూర్తి కావడంతో ప్రారంభించారు.

### - రోడ్లు అభివృద్ధికి చిహ్నం : గడ్కరీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

2లో..



# కేసీఆర్ సీక్రెట్ ప్లాన్

### - బీఆర్‌ఎస్‌లో ఊహించని మార్పులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో కేసీఆర్ స్టైల్ చాలా భిన్నమైంది. చాలా కాలంగా సైలెంట్‌గా ఉంటూ ఒక్కసారి జనంలోకి వచ్చి సంచలనంగా మారుతారు. ఇప్పుడు అదే జరుగుతోందా అనే చర్చ బీఆర్‌ఎస్‌లో నలుగుతోంది. వివిధ కారణాలతో చాలా కాలంగా సైలెంట్‌గా ఉంటున్నారు కేసీఆర్. పార్టీ ఆవిర్భావం సందర్భంగా వరంగల్‌లో పెట్టిన సమావేశం తర్వాత మరోసారి జనంలోకి వచ్చింది లేదు. కానీ తరచూ పార్టీ నేతలతో మాత్రం సమావేశం అవుతున్నారు. కానీ గత వారం పది రోజుల నుంచి ఏకధాటిగా మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో ఏదో పెద్దగానే ప్లాన్ చేస్తున్నారని పార్టీనేతలు చెబుతున్నారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లోనే గురువారం కేటీఆర్ , హరీష‌రావు, జగదీష్ రెడ్డితో కేసీఆర్ సుదర్ఘంగా సమావేశమయ్యారు.

దాదాపు పది గంటల పాటు సమావేశం సాగింది. ఇవాళ కూడా కంటిన్యూగా సమావేశం జరుగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసలు కేసీఆర్ సమావేశాలు వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏంటీ?

2లో..



# స్పోర్ట్స్ పాలసీతో ప్రపంచంతో పోటీ

- తెలంగాణ క్రీడా విధానం కేవలం ఒక కాగితం కాదు, బంగారు రేకులతో రాసిన పత్రం
- ఒలంపిక్స్ లో పతకం తేవడమే లక్ష్యం గా పనిచేస్తాం
- స్పోర్ట్స్ పాలసీతో రాష్ట్రంలో కొత్త అధ్యాయం మొదలుకావాలి
- క్రీడలకు బడ్జెట్ లో నిధులు కేటాయిస్తాం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకు వస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాదులోని హెచ్ఐసీసీలో నిర్వహించిన "ఫస్ట్ ఎడిషన్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాగా తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ-2025 "ను అధికారికంగా విడుదల చేశారు. క్రీడలను ప్రోత్సహించడం తమ ప్రభుత్వ విధానం అని స్పష్టం చేశారు.తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌లో స్పోర్ట్స్ పాలసీకి ప్రత్యేక అధ్యాయంగా స్థానం ఇచ్చామన్నామని సీఎం పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ తెలంగాణ యువత రాణించాలని కోరారు. ప్రపంచస్థాయిలో పోటీ పడేందుకు సమర్థవంతమైన విధానాలను తీసుకొచ్చామన్నారు. క్రీడా విధానంలో రాజకీయ జోక్యాన్ని తగ్గించి ప్రొఫెషనల్ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ను ప్రోత్సహించడం తమ ప్రధాన లక్ష్యమన్నారు.అంతే కాకుండా తెలంగాణ ప్రభుత్వం పలు అంతర్జాతీయ క్రీడా సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకుంది. ముఖ్యంగా క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, ట్రైనింగ్ శిబిరాలు, టాలెంట్ స్కౌటింగ్, స్పోర్ట్స్ సైన్స్ సపోర్ట్, ఫిట్‌నెస్ ల్యాబ్స్ వంటి అంశాల్లో విదేశీ నిపుణుల భాగస్వామ్యం పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. క్రీడా మైదానాల వినియోగం విషయంలో కూడా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. పలు మైదానాలు ఇప్పుడు పెళ్లిళ్లు, ఈవెంట్ల కోసం వాడుతున్నారని మండిపడ్డారు. ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే విషయమని ఇకపై క్రీడా మైదానాలను క్రీడల కోసమే వినియోగించాలని అన్నారు.ప్రభుత్వం సరైన దిశలో క్రీడా అవకాశాలను కల్పించకపోతే యువత మాదక ద్రవ్యాల బానిసలవుతారని హెచ్చరించారు. క్రీడలు అంటే కేవలం ఫిజికల్ యాక్టివిటీ కాదని అది జీవిత శైలిని మారుస్తుందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి ప్రకటనతో తెలంగాణలో స్పోర్ట్స్

2లో..

## 'అన్నదాత సుఖీభవ'కు

# చంద్రబాబు శ్రీకారం

- రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,000 జమ
- ఏటా రూ.20,000 ఇస్తామన్న హామీలో భాగంగా తొలి విడత సాయం విడుదల
- వ్యవసాయానికి సాంకేతికతను జోడించి రైతులకు అండగా ఉంటామని వెల్లడి
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని ప్రకటన



**ప్రకాశం (ప్రశ్న న్యూస్)** ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీని నెరవేర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేసింది. సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత ముఖ్యమైన 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెం గ్రామంలో పచ్చని పొలాల మధ్య రైతన్నలతో కలిసి ఆయన ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి తొలి విడతగా రూ.7,000 చొప్పున నేరుగా జమ చేశారు. ఈ పథకం కింద రైతులకు ఏటా రూ.20,000 ఆర్థిక

2లో..

# మంత్రి కొండా సురేఖకు బిగ్ షాక్

### క్రిమినల్ కేసు నమోదుకు కోర్టు ఆదేశం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మంత్రి కొండా సురేఖకు బిగ్ షాక్ తగిలింది. కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, నటి సమంత విడాకుల వ్యవహారంలో కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. కొండా సురేఖపై పరువు నష్టం దావా దాఖలు చేశారు. తనపై మంత్రి కొండా సురేఖ నిరాధార ఆరోపణలు చేసినట్టుగా కేటీఆర్ పేర్కొన్నారు. కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ప్రాథమిక సాక్ష్యాల ఆధారంగా కొండా సురేఖపై ఈ నెల 21వ తేదీ లోపు క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే కొండా సురేఖకు నోటీసు జారీ చేయాలని నాంపల్లి కోర్టు స్పష్టం చేసింది. ఇక, ఫోన్ ట్యాపింగ్ అంశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలు గుప్పించిన మంత్రి కొండా సురేఖ.. హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంత విడిపోవడానికి ఆయనే కారణమని అన్నారు. చాలా మంది హీరోయిన్లు

2లో..



## మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు

### - 10 లక్షల జరిమానా విధిస్తూ ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు

**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ బెంగళూరు ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అంతేకాకుండా రూ. 10 లక్షల జరిమానా విధించింది. బాధితురాలికి రూ. 7 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

2లో..



## గ్రామాల పేర్లలో కుల ప్రస్తావన

### - ఎన్‌హెచ్‌ఆర్‌సీ కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా గ్రామాలు, కాలనీలు, వీధులకు ఉన్న కులసూచిక, అవమానకరమైన పేర్ల విషయంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఇలాంటి పేర్లను కొనసాగించడం రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ, ఆత్మగౌరవ




2లో..

## రష్యాలో ఆగని భూకంపాలు

### - సునామీ హెచ్చరికలతో వణుకుతున్న కమ్చత్కా

మాస్కో (ప్రశ్న న్యూస్) రష్యాలోని కమ్చత్కా ద్వీపకల్పంలో భూకంపాల ప్రకంపనలు కొనసాగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం 8.7 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం,

2లో..



## రాహుల్‌ను ప్రధానిని చేస్తాం
# మోదీని దించి చూపిస్తాం

కోట్ల భారతీయుల స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. దేశం ఒకప్పుడు ఉగ్రవాద ప్రమాదాల్లో చిక్కినప్పుడు, పక్కనున్న పాకిస్తాన్ నుండి ముప్పు వచ్చినప్పుడు, ఇందిరా గాంధీ ధైర్యంగా యుద్ధాన్ని ప్రకటించారన్నారు. పాకిస్తాన్‌ను ఓడించి, ఆ దేశాన్ని రెండు భాగాలుగా విడదీసి, ఆ యుద్ధాన్ని జయించి, కాళీమాత గౌరవాన్ని నిలబెట్టారు. మూడోసారి ఉగ్రవాదుల చేతిలో దేశం ప్రమాదంలో ఉన్నప్పుడు, రాజీవ్ గాంధీ గారు తన ప్రాణాలను త్యాగం చేసి, దేశాన్ని రక్షించారన్నారు. అయినా కూడా "గాంధీ కుటుంబం దేశం కోసం ఏం చేసింది?" అన్న ప్రశ్నను ఎప్పుడూ లేపుతూనే ఉంటారని విమర్శించారు. ఈ దేశం కోసం మహాత్మా గాంధీ గారు, ఇందిరా గాంధీ గారు, రాజీవ్ గాంధీ గారు ప్రాణత్యాగం చేశారు.

### ప్రధాని పదవిని త్యాగం చేసిన సోనియా

ప్రధాని పదవిని త్యాగం చేసి ఆర్థిక నిపుణుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ గారిని భారత ప్రధాని చేయడం ద్వారా ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా భారత్ ఎదగడంలో సహకారాన్ని సోనియా అందించారన్నారు. తర్వాత రాష్ట్రపతి పదవిని చేపట్టే అవకాశం వచ్చినప్పటికీ సోనియా గాంధీ గారు దాన్నీ తిరస్కరించారు. రాహుల్ గాంధీ గురించి బీజేపీ నాయకులు ఎన్నో మాటలు మాట్లాడుతున్నారు. కానీ ఆయన చేసిన త్యాగం వాళ్లకు అర్థం కాదన్నారు. రాహుల్ గాంధీ కావాలనుకుంటే 2009 లోనే కేంద్ర మంత్రి అయి ఉండేవారు. ప్రధాని కూడా అయి ఉండేవారు. కానీ వారు ఆ పదవులకు దూరంగా ఉన్నారన్నారు. ఆ అవకాశాన్ని పార్టీ పెద్దలకి ఇచ్చి, తాను మాత్రం కేవలం ఒక కార్యకర్తగా ప్రజల కోసం పనిచేస్తున్నారు.

### పదవిని వదలడానికి సిద్ధంగా లేని మోదీ

నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఈ రోజు వరకూ, బీజేపీ నేతలు, ఆర్ఎస్ఎస్ కుటుంబం కూడా పదవి నుంచి మోదీ ని తప్పించడానికి ప్రయత్నాలు జరిగాయి. కానీ మోదీ గారు పదవిని వదలడానికి ఏ సందర్భంలోనూ సిద్ధంగా లేరన్నారు. రెండు నెలల క్రితం నేను మోహన్ భగవత్ 75 ఏళ్లు దాటిన వారు రిటైర్ కావాలన్నారు. మోదీ మాత్రం తన పదవిని వదిలి కొత్తవారికి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా లేరన్నారు. మోదీని గద్దె దించడమే రాహుల్ గాంధీ లక్ష్యం. ఇది రాబోయే ఎన్నికల్లో జరగబోతోందన్నారు. సంఘ్ కుటుంబం చేయలేకపోయిన పనిని, అటల్ బిహారీ వాజ్‌పేయి చేయలేకపోయిన పనిని, రాహుల్ గాంధీ చేసి చూపిస్తారన్నారు రాహుల్ గాంధీ నేతృత్వంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీకి 150 సీట్లు దాటకుండా తగిన గుణపాఠం చెప్పే బాధ్యతను మేము తీసుకుంటామని ప్రకటించారు.

# స్వదేశీ వస్తువులే కొనుగోలు చేద్దాం

ఉండాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశం నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై 25% సుంకం విధించారు. రష్యా నుండి చమురు, ఆయుధాలు రి కొనుగోలు చేస్తున్నందుకు మరింత జరిమానాలు విధిస్తామని హెచ్చరించిన తరుణంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

### స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలి

దేశీయ వస్తువులను కొనుగోలు చేయాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు, ఇది దేశ సేవకు ఒక నిజమైన నివాళిగా ఉంటుందని, మహాత్మా గాంధీకి సమర్పణగా ఉంటుందని పేర్కొన్నారు. "ప్రపంచం అస్థిరత వాతావరణంలో ఉన్నప్పుడు, మనం కూడా స్వదేశీ వస్తువులను మాత్రమే విక్రయించాలి. ప్రతి క్షణం, మనం స్వదేశీ వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలి," అని ఆయన అన్నారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి సిద్ధంగా ఉందని, అందుకే దేశం తన ఆర్థిక ప్రయోజనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మోదీ అన్నారు. "మా రైతులు, చిన్న తరహా పరిశ్రమలు, యువతకు ఉపాధి... వారి సంక్షేమం మా అత్యంత ప్రాధాన్యత. ప్రభుత్వం ఈ దిశలో అన్ని ప్రయత్నాలు చేస్తోంది," అని స్పష్టం చేశారు.

### మహాత్ముడే ఆదర్శం

మోదీ తన పిలుపును మహాత్మా గాంధీ స్వదేశీ ఉద్యమంతో ముడిపెట్టారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా, భారతీయులు గాంధీ ఆదర్శాలను సమర్థించడమే కాక, దేశ ఆర్థిక బలాన్ని పెంపొందించవచ్చని ఆయన అన్నారు.స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడం ద్వారా దేశీయ రైతులు, చిన్న పరిశ్రమలను రక్షించవచ్చన్నారు. స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడం ద్వారా, అమెరికా వంటి దేశాల సుంకా ప్రభావాన్ని తగ్గించవచ్చని, దీనివల్ల దేశీయ పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు దెబ్బతినవని భావిస్తున్నారు.

### వారణాశిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

మోదీ తన లోక్‌సభ నియోజకవర్గం వారణాసిలో 51వ సందర్శన సందర్భంగా, 2,180 కోట్ల రూపాయల విలువైన 52 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, కొన్నింటిని ప్రారంభించారు. వీటిలో వారణాసి-భదోహీ రోడ్డు, చితౌని-షూల్ టంకేశ్వర్ రోడ్డు విస్తరణ మరియు హర్దత్‌పూర్ వద్ద రైల్వే ఓవర్‌బ్రిడ్జ్ నిర్మాణం వంటివి ఉన్నాయి. అదనంగా, ఆయన పీఎం-కిసాన్ పథకం కింద 20,500 కోట్ల రూపాయలను రైతులకు బదిలీ చేశారు, ఆరోగ్యం, విద్య, పర్యాటకం, మౌలిక సదుపాయా, గ్రామీణాభివృద్ధి రంగాలలో కొత్త పథకాలను ప్రారంభించారు.

## ఏపీలో జాతీయ రహదారులకు
# శంకుస్థాపనలు

ఎన్. చంద్రబాబు నాయుడు దీర్ఘకాలిక దృష్టిని, రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రాన్ని భారతదేశ ఆర్థిక వృద్ధి కేంద్రంగా మారుస్తాయని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని గడ్కరీ ప్రశంసించారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆయన సహకారాన్ని కొనియాడారు. "అమెరికాలో మంచి రహదారుల వల్ల అమెరికా సంపన్నమైంది" అని పేర్కొంటూ, మౌలిక సదుపాయాల అభివృద్ధి దేశ పురోగతికి ఆధారమని నొక్కి చెప్పారు.

ఈ రహదారులు వ్యవసాయం, పరిశ్రమలు, మరియు వాణిజ్యాన్ని ప్రోత్సహిస్తాయని, తద్వారా రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడతాయని ఆయన తెలిపారు. భారతదేశంలో లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులు రవాణా సామర్థ్యాన్ని పెంచడం ద్వారా లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గిస్తాయని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నంలో రూ. 1,85,000 కోట్ల ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లిలో రూ. 1,877 కోట్ల బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ఊతం ఇస్తాయని ఆయన తెలిపారు.

### రాష్ట్రంలో మరో 20 పోర్టుల నిర్మాణం: చంద్రబాబు

"అభివృద్ధికి, నాగరికతకు రహదారులు చిహ్నం" అని చంద్రబాబు పేర్కొన్నారు. మంచి రహదారులు ఆర్థిక వృద్ధి, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాయని ఆయన తెలిపారు. ఈ 29 జాతీయ రహదారి ప్రాజెక్టులు 272 కిలోమీటర్ల పొడవును కవర్ చేస్తాయి, రాష్ట్రంలో కనెక్టివిటీని గణనీయంగా మెరుగుపరుస్తాయన్నారు.

"తలపెట్టిన ప్రతి ప్రాజెక్టును సమర్థంగా పూర్తి చేసిన వ్యక్తి"గా గడ్కరీని ప్రశంసించారు. గడ్కరీ చొరవ వల్ల దేశవ్యాప్తంగా రోజుకు 37 కిలోమీటర్ల పొడవైన హైవే నిర్మాణం జరుగుతోందని ఆయన తెలిపారు. గడ్కరీ హయాంలో జాతీయ రహదారుల అభివృద్ధి గణనీయంగా మెరుగైందని, ముఖ్యంగా ముంబై-పుణె మధ్య తొలి పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) మోడల్ రోడ్డు నిర్మాణం ఒక మైలురాయిగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు గడ్కరీ ఇచ్చిన మద్దతును ఎప్పటికీ మర్చిపోలేను అని చంద్రబాబు అన్నారు. గడ్కరీ హయాంలో సాగర్‌మాలా మరియు భారత్‌మాలా వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు భారతదేశ రహదారి వ్యవస్థను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో మరో 20 పోర్టుల నిర్మాణం జరగనుందని, ఇవి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తాయని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో నదులు మరియు కాలువలు పుష్కలంగా ఉన్నందున, డ్రై పోర్టుల నిర్మాణానికి అవకాశం ఉందని ఆయన అన్నారు.

### కూటమి 15 ఏళ్లు స్థిరంగా ఉండాలి: పవన్ కళ్యాణ్

కూటమిలో ఉన్న మూడు పార్టీల్లోని నేతలు, కార్యకర్తలకు చిన్నచిన్న పొరపచ్చాలు ఉన్నా మీ స్థాయిలోనే పరిష్కరించుకొని ముందుకెళ్లాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

మన కూటమి ఐక్యతను దెబ్బతీయడానికి వైసీపీ నేతలు ప్రయత్నం చేస్తున్నారనిని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అభివృద్ధిలో వెనుకబడ్డ ఆంధ్రప్రదేశ్ తిరిగి ముందుకు వెళ్లే ప్రయత్నం చేయాలని ఆకాంక్షించారు. కనీసం 15 సంవత్సరాలు ఈ కూటమి చాలా బలంగా ఉండాలన్నారు.

## రాహుల్ గాంధీ అణుబాంబుకు
# రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్

సూచించారు. గతంలో భూకంపం అంటూ ఇలాగే హెచ్చరికలు జారీ చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత అది తుస్సుమని పేలిందని వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి ప్రతిపక్ష నేత చేసే వ్యాఖ్యలు సరికాదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టింది. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ విడుదల చేసింది. ఈ ప్రక్రియను రాహుల్ గాంధీ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారు.

# కేసీఆర్ సీక్రెట్ ప్లాన్

### స్పీకర్‌పై ఎలా ఒత్తిడి చేయాలి.?

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు మూడు నెలల గడువు ఇచ్చింది. దీనిపై ఎలాంటి వ్యూహాన్ని అనుసరించాలి. వారిపై ఎలా అనర్హత వేటు వేయించాలనే విషయాలపై కూడా మంతనాలు సాగిస్తున్నారు. స్పీకర్ అనుకూలంగా నిర్ణయం తీసుకునేల ఎలా ఒత్తిడి తీసుకురావాలనే చర్చకూడా పార్టీలో జరుగుతోంది.

### పార్టీ అంతర్గత విభేదాలపై

వరంగల్ సమావేశం తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీలో కూడా చాలా అప్‌డేట్స్ మనం చూశాం. కానీ ఏ విషయంపై కూడా కేసీఆర్ అటు ఇంటర్నెల్‌చర్చల్లో కానీ, వేరే ఎక్కడ కూడా స్పందించలేదు. ముఖ్యంగా కవిత విషయంలో సైలెంట్‌గా ఉంటూ వస్తున్నారు. ఒకటిరెండుసార్లు కేటీఆర్ స్పందించారే తప్పా అధినేత నుంచి వేరే ఏ వ్యక్తి కూడా స్పందించలేదు. ఇప్పటికి కూడా ఆ వివాదం ఇంకా కొలిక్కి రాలేదు. కవిత ఎక్కడా బీఆర్ఎస్ ప్రమేయం లేకుండానే తన కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నారు.

### కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదిక

బీఆర్ఎస్ పార్టీలోనే కాకుండా తెలంగాణ రాజకీయాల్లో కూడా చాలా అప్‌డేట్స్‌చూశాం. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై పెను దుమారమే రేగుతోంది. దీనిపై విచారణ చేసిన కమిటీ తన నివేదికను సిద్ధం చేసింది. ఇందులో ఏం ఉందనే ఆసక్తి యావత్ తెలుగు రాష్ట్రాల్లో ఉంది. ఇది కూడా పార్టీని టెన్షన్ పెడుతోంది. ఈ విచారణకు కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్ హాజరై తమ వాదనలను వినిపించారు. ఇప్పుడు ఫైనల్ రిపోర్టులో ఏం ఉంది. అది రాజకీయంగా ఎంత సంచలనం కలిగించబోతోంది అనే విషయాలపై చర్చ జరుగుతోంది. ఈ రిపోర్టులో తమకు వ్యతిరేకంగా విషయాలు ఉంటే ప్రజల్లోకి ఎలా వెళ్లాలి, ప్రభుత్వ ప్రచారాన్ని ఎలా తిప్పికొట్టాలనే విషయాలపై దృష్టి పెట్టారు.

### బీజేపీకి ఢీ కొట్టే ప్లాన్

తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా వచ్చిన రామచందర్రావు జిల్లాలను చుట్టేస్తున్నారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనంటూ చెప్పుకుంటున్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని అంతర్గత కుమ్ములాటలతో ప్రజల తరపున పోరాడే శక్తి ఆ పార్టీకి లేదని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు చూసి ఓటేసిన ప్రజలు మోసపోయారని ఇప్పుడు బీజేపీవైపు ప్రజల చూస్తున్నారని ఆయన ప్రచారం చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని ఊరూరా తిరుగుతున్నారు. ఇది కూడా బీఆర్ఎస్‌ను పరుగులు పెట్టించేలా చేస్తుంది.

### తరుముకొస్తున్న లోకల్ బాడీ ఎన్నికలు

తెలంగాణలో మరికొన్ని రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభంకానున్నాయి. పార్టీ బలోపేతానికి ఆయువుపట్టుగా భావించే ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని అన్ని పార్టీలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే కాంగ్రెస్ పాదయాత్రతో ప్రజలను కలుస్తుంటే, జిల్లా యాత్రలపేరుతో బీజేపీ జనంలో ఉంటోంది. ఇక్కడ బీఆర్ఎస్ మాత్రం కాస్త వెనకబడిందనే చెప్పాలి. ఇప్పుడు ఈవిషయంపై కూడా వ్యూహరచన చేస్తున్నారు కేసీఆర్. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి అయ్యే వరకు కేడర్ అంతా ప్రజల్లో ఉంటూనే ప్రచారం చేయాల్సిన అంశాలపై దృష్టి పెట్టబోతున్నారు.

### బీసీ రిజర్వేషన్ కోసం పోరాటం

బీసీ రిజర్వేషన్ అంశంపై బీఆర్ఎస్ ఇప్పటి వరకు పెద్దగా పట్టించుకున్నది లేదు. కానీ అన్ని పార్టీలు బీసీ జపం చేస్తున్న వేళ ఇప్పటికైనా స్పందించాలనే ఉద్దేశంతో భారీ స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది. దీనిపై చర్చించేందుకు కరీంనగర్‌లో బీసీ సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. దీన్ని విజయవంతం చేసి కాంగ్రెస్ బీజేపీకి షాక్ ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారం ఏంటీ, దాన్ని ఎలా కౌంటర్ చేయాలనే అంశాలపై ఫోకస్ పెట్టినట్టు సమాచారం.ఇలా పార్టీలోని అంతర్గత సమస్యలు, రాజకీయ ప్రత్యర్థలను ఢీ కొట్టే వ్యూహాలను కేసీఆర్ సిద్ధం చేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# గ్రామాల పేర్లలో కుల ప్రస్తావన

హక్కులను కాలరాయడమేనని స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. గత నెలలో అందిన ఒక ఫిర్యాదును ఎన్‌హెచ్ఆర్‌సీ సభ్యుడు ప్రియాంక్ కనూంగో నేతృత్వంలోని ధర్మాసనం జూలై 28న పరిశీలించింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా కుల వివక్షను ప్రతిబింబించేలా ఊర్ల పేర్లు ఉండటంపై ఫిర్యాదుదారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పేర్లు షెడ్యూల్డ్ కులాల ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని, సామాజిక వివక్షకు కారణమవుతున్నాయని కమిషన్ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో, మానవ హక్కుల పరిరక్షణ చట్టం-1993లోని సెక్షన్ 12 కింద ఈ విషయాన్ని సుమోటోగా స్వీకరించినట్లు కమిషన్ తెలిపింది.

పోస్టల్ విభాగంతో పాటు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు పంపింది. ఇలాంటి అవమానకరమైన పేర్లను సమీక్షించి, వాటిని మార్చాలని ఫిర్యాదుదారు కోరినట్లు కమిషన్ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ సందర్భంగా గతంలోని పలు ప్రభుత్వ ఆదేశాలు, న్యాయస్థానాల తీర్పులను ఎన్‌హెచ్ఆర్‌సీ ఉటంకించింది. 'హరిజన్', 'గిరిజన్' వంటి పదాలను వాడొద్దని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 1982లోనే ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేసింది. అలాగే, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నివారణ చట్టం-1989 ప్రకారం కులం పేరుతో దూషించడం నేరమని స్పష్టం చేసింది. ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఇలాంటి పేర్ల మార్పునకు చర్యలు తీసుకున్నాయని తెలిపింది. నాలుగు వారాల్లోగా తమ పరిధిలో కులసూచిక పేర్లతో ఉన్న పట్టణాలు, గ్రామాలు, పంచాయతీలు, ఇతర ప్రభుత్వ ప్రదేశాల జాబితాను సమర్పించాలని ఎన్‌హెచ్ఆర్‌సీ ఆదేశించింది. వాటిని మార్చడానికి తీసుకుంటున్న చర్యలపై సమగ్ర నివేదిక (ఏటీఆర్) ఇవ్వాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ రికార్డులు, పరిపాలనా నామకరణంలో పాతుకుపోయిన వివక్షను రూపుమాపి, రాజ్యాంగ విలువలను ప్రతిబింబించేలా చూడటమే తమ లక్ష్యమని కమిషన్ పేర్కొంది.

# రష్యాలో ఆగని భూకంపాలు

సునామీ భయాలను రేకెత్తించిన విషయం మరవక ముందే, శనివారం నాడు అదే ప్రాంతంలో మరోసారి భూమి కంపించింది. ఈ వరుస ఘటనలతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే, జులై 30న కమ్చట్కా తీరంలో శక్తివంతమైన భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 8.7గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్జీఎస్) ధ్రువీకరించింది. తొలుత భూకంప తీవ్రతను 8.0గా అంచనా వేసినప్పటికీ, తాజా సమాచారం ఆధారంగా దానిని 8.7కు సవరించారు.

పెట్రోపావ్లోవ్స్క్-కమ్చట్స్కీ నగరానికి ఆగ్నేయంగా 125 కిలోమీటర్ల దూరంలో, సముద్ర గర్భంలో 19.3 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. ఈ భారీ భూకంపం కారణంగా పసిఫిక్ మహాసముద్రంలోని పలు ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. రష్యా, జపాన్ తీర ప్రాంతాలను మూడు గంటల్లో సునామీ అలలు తాకే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. దీంతో అప్రమత్తమైన యంత్రాంగం తీర ప్రాంత ప్రజలను సురక్షితమైన, ఎత్తైన ప్రదేశాలకు తరలివెళ్లాలని సూచించింది. భూకంపం కారణంగా భవనాలు తీవ్రంగా కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఫర్నిచర్ దానంతట అదే కదులుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. పలుచోట్ల భవనాలకు, మౌలిక వసతులకు నష్టం వాటిల్లినట్లు స్థానిక నివేదికలు వెల్లడించాయి. ఈ ఘటన జరిగిన కొద్ది రోజులకే, శనివారం (ఆగస్టు 2) జీఎంటీ కాలమానం ప్రకారం ఉదయం 11:06 గంటలకు అదే ప్రాంతంలో మరో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.4గా నమోదైనట్లు జర్మనీకి చెందిన జీఎఫ్జెడ్ జియోసైన్సెస్ రీసెర్చ్ సెంటర్ వెల్లడించింది. ఇది భూమికి 10 కిలోమీటర్ల లోతున సంభవించినట్లు పేర్కొంది. ప్రపంచంలో అత్యంత చురుకైన టెక్టోనిక్ జోన్లలో ఒకటైన 'పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్' ప్రాంతంలో కమ్చట్కా ఉండటమే ఈ వరుస భూకంపాలకు ప్రధాన కారణమని భూగర్భ శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు.

# స్పోర్ట్స్ పాలసీతో ప్రపంచంతో పోటీ

యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీల ఏర్పాటుకు ముందడుగు పడింది. పీపీపీ (ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్) విధానాన్ని అనుసరించనున్నారు. క్రీడల్లో మెడల్స్ సాధించిన వారు, స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్‌లో అనుభవం ఉన్నవారితో కలిసి ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేశారు. తెలంగాణ నుంచి ఇప్పటికే అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, సిరాజ్, నిఖత్ జరీన్, దీప్తీ శర్మ, రవితాం లాంటి క్రీడాకారులు దేశానికి గర్వకారణంగా నిలిచారని సీఎం గుర్తు చేశారు. వీరి తరహాలో మరిన్ని ప్రతిభలు వెలుగులోకి రావాలంటే రాష్ట్రం సరైన ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. 2026లో జరిగే ఖేలో ఇండియా గేమ్స్ను తెలంగాణలో నిర్వహించేందుకు కేంద్ర క్రీడా శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవియాతో మాట్లాడినట్టు సీఎం వెల్లడించారు.

# మంత్రి కొండా సురేఖకు బిగ్ షాక్

తొందరగా పెళ్లిళ్లు చేసుకుని సినిమా ఫీల్డ్ నుంచి తప్పుకోవడానికి కూడా కారణం కేటీఆర్ అని సంచలన ఆరోపణలు చేశారు. అలాగే ఎన్ కన్వెన్షన్ సెంటర్‌కు సంబంధించి కూడా ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ క్రమంలోనే కేటీఆర్, నాగార్జునలు వేర్వేరుగా కొండా సురేఖపై పరువు నష్టం దావా దాఖలు చేశారు. కేటీఆర్ తొలుత కొండా సురేఖకు నోటీసులు జారీ చేశారు. తన పరువు నష్టం కలిగించే ప్రకటనలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. అయితే కొండా సురేఖ ఆమె చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోలేదని భావించిన కేటీఆర్ ఆమెపై క్రిమినల్ పరువు నష్టం దావా వేశారు. కొండా సురేఖ చర్యలు వ్యక్తిగత నష్టాన్ని కలిగించడమే కాకుండా తన ప్రతిష్టను కూడా దెబ్బతీశాయని కేటీఆర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.సురేఖ ఇలాంటి పరువు నష్టం కలిగించే చర్యలకు పాల్పడటం ఇదే మొదటిసారి కాదని అన్నారు. ఇలాంటి నిరాధారమైన వ్యాఖ్యలు చేసినందుకు గతంలో సురేఖను ఎన్నికల సంఘం మందలించిందని కేటీఆర్ తన పిటిషన్‌లో ప్రస్తావించారు.

# 'అన్నదాత సుఖీభవ'కు చంద్రబాబు శ్రీకారం

సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ. 5,000, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ వాటాగా రూ. 2,000 కలిపి మొత్తం రూ. 7,000 రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ ఒక్క విడతలోనే రాష్ట్రంలోని రైతులకు రూ. 3,175 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,343 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించిన చంద్రబాబు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ఈ పథకాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. "రైతుల కళ్లలో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలన్నదే నా కోరిక. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుండటం చెప్పలేని సంతృప్తినిస్తోంది," అని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి తెస్తామని, ఏ పంట వేస్తే లాభాలు వస్తాయో అధ్యయనం చేసి సూచనలు అందిస్తామని భరోసా ఇచ్చారు. రైతులకు ఇతర పథకాల ద్వారా కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీలను పెంచామని, ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ. 1.50కే అందిస్తున్నామని గుర్తుచేశారు. మహిళల కోసం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, దీపం పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. పథకం అమలులో రైతులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి కోసం ప్రత్యేక పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్ (155251) ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు.

# మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు

ఈ అత్యాచారం కేసులో ఇటీవల విచారణ పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోష్ గజానన హెగ్డే, మాజీ ఎంపీని దోషిగా నిర్ధారించారు. నిన్న దోషిగా తేల్చిన సమయంలో, ఈరోజు శిక్ష ఖరారు చేయడానికి ముందు ప్రజ్వల్ రేవణ్ణ కన్నీటిపర్యంతమయ్యారు. న్యాయస్థానం వెలుపల ఆయన విలపించారు. కేఆర్ నగర్‌కు చెందిన ఓ మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర పోలీస్ స్టేషన్‌లో ప్రజ్వల్ రేవణ్ణ తనపై అత్యాచారం చేశాడంటూ ఫిర్యాదు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఆ తరువాత ప్రజ్వల్‌పై మరికొన్ని అత్యాచార కేసులు కూడా నమోదయ్యాయి. ఈ కేసులో నిన్న ప్రజ్వల్‌ను దోషిగా తేల్చిన కోర్టు, నేడు శిక్షను ఖరారు చేసింది.

## ప్రజల భద్రత...! ?
# సౌకర్యం కోసం కృషి చేస్తా...!!

- ప్రముఖ సామాజిక వేత్త : తూడి లచ్చన్న
- స్వగ్రామం పై మమకారాన్ని చాటుకున్న తూడి లచ్చన్న
- మల్లాపూర్ చెరువు కట్ట దిగుడు దారి పునరుద్ధరణ
- తూడి లచ్చన్న యుద్ధప్రాతిపదికన చర్యలు





**గంగాధర,(ప్రశ్న న్యూస్)** చొప్పదండి నియోజకవర్గం, గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త, టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న తన స్వగ్రామం పట్ల మమకారం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే, మల్లాపూర్ చెరువు కట్ట నుండి నడింపల్లి కి వెళ్లే దిగుడు దారి చాలా ఇరుకుగా ఉండి ప్రమాదకరంగా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గ్రామస్థుల విజ్ఞప్తికి స్పందించిన తూడి లచ్చన్న వెంటనే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు.శనివారం రోజున 100 ట్రిప్పుల మొరం పోయించి దిగుడు దారిని విశాలంగా చేసి, ప్రమాదాలను నివారించేలా రహదారిని సురక్షితంగా మార్చారు. గ్రామ ప్రజల పట్ల తన మమకారం మరోసారి రుజువు చేసిన తూడి లచ్చన్నకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తూడి లచ్చన్న మాట్లాడుతూ, "నా స్వగ్రామం మల్లాపూర్ అభివృద్ధి నా బాధ్యత. గ్రామ ప్రజల సమస్యలు తెలిసి కూడా వాటిని పట్టించుకోకపోవడం తప్పు. చెరువు కట్ట దిగుడు దారి సమస్య తెలిసిన వెంటనే చర్యలు చేపట్టాను. గ్రామస్తుల భద్రత, సౌకర్యం కోసం ఎప్పుడూ కృషి చేస్తాను. గ్రామం అభివృద్ధి చెందితేనే మనందరం అభివృద్ధి చెందుతాం. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు ఎదురుకాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తాను" అన్నారు.

## సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి

# నివారణకు మార్గం

మంచిర్యాల, : సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు మార్గమని మంచిర్యాల జిల్లా క్షయ నివారణాధికారి డా. సుధాకర్ నాయక్ తెలిపారు శనివారం నెన్నెల మండల కేంద్రంలోని రైతు వేదికలో క్షయ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. అక్కడి హాజరైన రోగులు, ప్రజలతో మాట్లాడారు. ఆయన క్షయ వ్యాధి నివారణకై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు.

## బొగ్గుపెల్లలు పడి కార్మికుడు మృతి

చెన్నూరు, : సింగరేణి బొగ్గు గనుల్లో ప్రమాదం జరిగి ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. మందమర్రి సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో సెకండ్ షిఫ్ట్‌లో కార్మికులు పని చేస్తుండగా సైడ్ రూఫ్ ఫాల్ కూలింది. ఆ సమయంలో అక్కడే పని చేస్తున్న కార్మికుడు శ్రవణ్ కుమార్(32)పై బొగ్గుపెల్లలు పడి మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గంజాయి విక్రేతల అరెస్ట్

జగిత్యాల, : జగిత్యాల పట్టణ, కోడిమ్యాల పోలీస్ లు 2. 250 కిలోల గంజాయి దాదాపు 1, 50, 000 విలువ గల గంజాయి అమ్ముతున్న 5 గురు వ్యక్తులను వల వేసి పట్టుకున్నామని డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. శనివారం జగిత్యాలలోని ఎస్డిపివో కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలిపారు. పూడూరు గ్రామానికి చెందిన ప్రశాంత్, చలిగల్ కు చెందిన నవీన్ , గంగాధర కు చెందిన వంశీలు నాగపూర్ నుండి గంజాయి తీసుకువచ్చి అమ్ముతున్నారు.

## కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

కరీంనగర్, : కరీంనగర్ – జగిత్యాల ప్రధాన రహదారిపై కొత్తపల్లి మండల కేంద్రం గాంధీ విగ్రహం వద్ద శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యాన్, కారు ఒకదానికొకటి ఎదురెదురుగా ఢీకొన్నాయి. తీవ్ర వేగంతో కారు పూర్తిగా ధ్వంసమైంది. అయితే అదృష్టవశాత్తు, ఎయిర్‌బెలూన్లు తెరుచుకోవడంతో అందరూ ప్రాణాపాయంగా తప్పించుకుని సురక్షితంగా బయటపడ్డారు.

## రైతుల ఇబ్బందులు పట్టని ప్రభుత్వం

కోరుట్ల, : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఇబ్బందులు పట్టించుకోవడం లేదని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత విమర్శించారు. శనివారం జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో పొలంలో నాట్లు వేస్తున్న మహిళలతో ముచ్చటించారు. విత్తనాలు ఎరువులు కూడా సరియైన సమయంలో ఇవ్వక రైతులను గోస పెడుతుందని అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులను రాజు చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కన్నీళ్లు పెట్టిస్తుందన్నారు.

## రైతుల ఇబ్బందులు పట్టని ప్రభుత్వం



ధర్మపురి, : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఇబ్బందులు పట్టించుకోవడం లేదని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత విమర్శించారు. శనివారం జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో పొలంలో నాట్లు వేస్తున్న మహిళలతో ముచ్చటించారు. విత్తనాలు ఎరువులు కూడా సరియైన సమయంలో ఇవ్వక రైతులను గోస పెడుతుందని అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులను రాజు చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కన్నీళ్లు పెట్టిస్తుందన్నారు.

## ప్రభుత్వ స్థలం అద్దెకు ఇచ్చి మోసం...

భద్రాచలం, : ఓ వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని అద్దెకు ఇచ్చి మోసం చేశాడంటూ ఓ మహిళ భద్రాచలంలో శనివారం ధర్నా చేపట్టింది. వివరాల్లోకెళి తే. పట్టణంలోని ఏఎంఆర్ సినిమా హాల్ ఎదుట ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అడబాల శ్రీను అనే వ్యక్తి రమాదేవి అనే మహిళకు రెండేళ్లకు అగ్రిమెంట్ చేసుకుని రూ. 70వేలు అడ్వాన్స్ తీసుకుని నెలకు రూ. 5 వేల చొప్పున అద్దెకిచ్చాడు. ఆపై విషయం తెలుసుకున్న రమాదేవి కోర్టుకి వెళ్లినప్పటికీ అది ప్రభుత్వ భూమిగా న్యాయమూర్తి నిర్ధారించారు. దీంతో ఆమె ధర్నాకు పూనుకున్నారు.

## రోడ్డు పక్కనే చెత్తా చెదారం

కొత్తగూడెం,: పారిశుధ్య నిర్వహణ లోపంతో సారపాక ప్రజానీకం ఇక్కట్లు తీవ్రమవుతున్నాయి. సారపాక శివారు ప్రాంతాల్లో రోడ్ల పక్కనే చెత్తాచెదారం దర్శనమిస్తున్నాయి. సారపాక మసీద్ రోడ్డు నుండి తాళ్ల గొమ్మురుకు వెళ్లే రహదారి వెంట చెత్త చెదారంతో దుర్వాసన వెదజల్లుతుంది. ప్రతిరోజు ఇదే రహదారి మార్గాన పాదాచారులు, స్కూల్ విద్యార్థులు వెళ్తుంటారని, విష కీటకాలు, విష సర్పాలు, డెంగ్యూ, మలేరియాకు గురిచేసే దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

## సీసీ రోడ్లు నిర్మించాలని వినతి



పినపాక, : గత ప్రభుత్వంలో మండల పరిషత్ నిధుల నుండి మణుగూరు మండలంలోని ముత్యాలమ్మ నగర్ గ్రామపంచాయతీ మదీనా నగర్ కు మంజూరైన సీసీ రోడ్లు త్వరగా నిర్మించాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు శనివారం మండలంలోని కట్టుమల్లారం, ముత్యాలమ్మనగర్ గ్రామ పంచాయితీల పరిధిలో ట్రెయినీ కలెక్టర్ సౌరబ్ శర్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పర్యటించగా వారికి గ్రామస్థులు సమస్యతో కూడిన వినతి పత్రం అందించారు.

## డీఈఓను నియమించాలని కలెక్టర్ కు ఆదేశాలు

ఇల్లందు, : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి ఎం. వెంకటేశ్వరాచారి ఉద్యోగ విరమణ పొందారు. నూతన జిల్లా విద్యాశాఖాధికారి నియామకంపై నిర్ణయం తీసుకోవాలని శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. కలెక్టర్ నిర్ణయం తర్వాత నూతన డీఈఓ ఎవరూ అనేది తెలియనుంది.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

పరకాల, : పరకాల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రేవూరి సంబంధిత అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరకాల మున్సిపాలిటీలోని డ్రైనేజీ వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను పునరుద్ధరించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పారిశ్రామికవేత్త బాలకిషోర్ రెడ్డి

## పుట్టినరోజు వేడుకలు



జనగామ, : గీసుగొండ మండలంలోని పేదల పెన్నిధి మనుగొండ వాస్తవ్యులు అల్లం బాల కిశోర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు వీరగోని రాజకుమార్ ఆధ్వర్యంలో పుట్టినరోజు కార్యక్రమం, బాల కిషోర్ రెడ్డి మీద పాటల సీడీని ఆవిష్కరణ చేశారు.

## 7న అరుణాచల క్షేత్రానికి ప్రత్యేక బస్సు

నారాయణఖేడ్, : పౌర్ణమి సందర్భంగా ఈనెల 7న నారాయణఖేడ్ నుంచి అరుణాచల క్షేత్రానికి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ మలేషియా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 7న సాయంత్రం నాలుగు గంటలకు నారాయణఖేడ్ నుంచి బస్సు బయలుదేరి కాణిపాకం, వేలూరు మీదుగా అరుణాచలం చేరుకుంటుందని చెప్పారు. గిరి ప్రదక్షిణ తరవాత తెలుగు ప్రయాణంలో 10వ తేదీన ఆలంపూర్ జోగులాంబ అమ్మవారి దర్శనం ఉంటుందని చెప్పారు.

## రాచన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



జహీరాబాద్, : శ్రావణమాసాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలంలోని బడం పేట్ రాచన్న స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, కార్యనిర్వాహణ అధికారి శివరుద్రప్ప, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### అమీన్‌పూర్ మున్సిపాలిటీ ప్రజల

## సమస్యలపై బీజేపీ మహాధర్నా

పటాన్‌చెరు, : అమీన్‌పూర్ మున్సిపాలిటీ ప్రజల సమస్యలపై బీజేపీ మహాధర్నా శనివారం చేపట్టారు. నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ. మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో డ్రైనేజీ, రోడ్ల సమస్యలు గత కొన్నేళ్లుగా తీవ్రంగా ఉన్నాయి. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ప్రభుత్వ అధికారులు, ప్రతినిధులు ఈ సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

ఆందోల్, : విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ అన్నారు. కంగ్టి కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులతో న్యాయ అవగాహన సమావేశం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్న నేరుగా సంప్రదించాలని చెప్పారు. చదువుకుంటే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.

### రోడ్డు వైన్డింగ్ బాధితులకు

## న్యాయం చేస్తాం ఎమ్మెల్యే

వనపర్తి, : వనపర్తి జిల్లా కేంద్రంలోని రామాలయం నుంచి మర్రికుంట వరకు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శనివారం మార్నింగ్ వాకింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని రోడ్డు వైన్డింగ్ కు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వ పరంగా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పగిడాల శ్రీనివాస్, పుట్టపాకల మహేష్, పాకనాటి కృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సానే కిచ్చారెడ్డి మాజీ ఎంపీపీ లక్కాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొడుకులు ఆస్తి తీసుకున్నారు... అమ్మను గెంటేశారు..!

నారాయణపేట, : నారాయణపేట జిల్లాలో మద్దూరు మండలం కాజీపూర్లో శనివారం ఓ హృదయ విదారక ఘటన వెలుగులోకి వచ్చింది. భర్త చనిపోయిన వృద్ధురాలు వడ్ల నాగమ్మకు ముగ్గురు కొడుకులు ఉన్నారు. 14 ఎకరాల భూమిని వారికి పంచిన తర్వాత ఏడాదికి ఒకరు చొప్పున తల్లిని చూసుకుంటామని ఒప్పందం చేసుకున్నారు. అయితే వారు ఆస్తి మొత్తం తీసుకుని తల్లిని బయటకు గెంటేశారు. ఆమె భిక్షాటన చేస్తూ జీవనం గడుపుతోంది. ఈ విషయంపై తహశీల్దార్ కు ఫిర్యాదు చేసి, న్యాయం చేయాలని వేడుకుంది.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

సూర్యాపేట, : ఆత్మకూర్(ఎస్) మండలం నెమ్మికల్ మెయిన్ రోడ్డుపై శనివారం తెల్లవారుజామున ఒక లారీ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో చెట్టు కూలి లారీ క్యాబిన్ పై పడటంతో డ్రైవర్ అందులోనే ఇరుక్కుపోయాడు. స్థానికులు జేసీబీ సాయంతో డ్రైవర్ ను బయటికి తీశారు. కానీ అప్పటికే డ్రైవర్ మృతి చెందాడు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కల నాటివేత

తుంగతుర్తి, : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటడం జరిగింది. తుంగతుర్తి శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవాలయంలో తుంగతుర్తి లైన్స్ క్లబ్ సభ్యులు గుండ గాని రాము, ఎనగందుల సంజీవ, కేదారి, ఓరిగంట శ్రీనివాస్, సుభాష్, గిరి టైలర్, గుడిపూడి లక్ష్మణరావు, వెంకట్ నారాయణ గౌడ్, తల్లాడ పద్మ, విజయ, శ్రీదేవి, దేవాలయ అర్చకులు కాటూరు రామాచార్యులు సిబ్బంది వెంకన్న పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

కోదాడ,: కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ సిపిఎస్ ప్రాథమిక పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు విధానంను 35వ వార్డు మాజీ కౌన్సిలర్ లలిత పరిశీలించారు. తదనంతరం విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్నం భోజనం అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అధిక లోడ్ తో పేలిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

ఎల్లారెడ్డి,: ఎల్లారెడ్డి సెగ్మెంట్లోని సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామంలో రమేష్ అనే రైతు పొలంలో ట్రాన్స్ఫార్మర్ పై అధికలోడ్ పడడంతో ఒక్కసారిగా పేలిపోయి ట్రాన్స్ఫర్ పూర్తిగా దగ్ధం అయినట్లు శనివారం రైతులు తెలిపారు. వ్యవసాయ పనులు చేసేందుకు వెళ్లిన రైతన్నలు ఒక్కసారిగా మంటలు వచ్చి ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా దగ్ధమైన దృశ్యాన్ని చూసి భయపడ్డార. విద్యుత్ అధికారులు వెంటనేవిద్యుత్ సరఫరా నిలిపివేశారని తెలిపారు.

## బీర్కూర్‌లో చోరీ

బాన్సువాడ, : కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో తాళాలు వేసిన రెండు ఇండ్లలో చోరీ జరిగింది. పక్కన ఇండ్లకు గోళ్లలు పెట్టీ దొంగలు చోరికి పాల్పడ్డారు. ఓ కుటుంబం హైదరాబాద్ వెళ్లగా, మరో కుటుంబం తమిళనాడు వెళ్లారు. తాళాలు ఉన్నట్లు గమనించిన దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. ఒ ఇంట్లో రూ. 10 వేల వరకు పోయినట్లు బాధితురాలు తెలిపింది. మరో ఇంటి యజమాని వచ్చే వరకు దొంగతనం ఏమి జరిగిందని తెలియదని పోలీసులు తెలిపారు.

### ఆహార భద్రత కార్డులు పంపిణి చేసిన

## ప్రభుత్వం సలహాదారులు

కామారెడ్డి, : కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం సలహాదారు షబ్బీర్ అలీ ఆహార భద్రత కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఎడ్ల రాజిరెడ్డి పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డిలో రక్షా బంధన్ సందర్భంగా

## ప్రత్యేక కార్యక్రమం

జుక్కల్, : ఎల్లారెడ్డిలో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, పోలీస్ అధికారులకు ప్రభుత్వ సేవకులకు బ్రాహ్మమ్మకుమారీస్ సభ్యులు శనివారం రాఖి కట్టి ప్రమానురాగాలు చాటారు. బ్రహ్మకుమారీస్ జయదీదీ ఆహ్వానంపై రక్షా బంధన్ వేడుకను నిర్వహించినట్లు తెలిపారు. రాఖి కడితే మాకు కట్నం క్రింద మీకు ఉన్న రెండు చెడు అలవాట్లను విడిచిపెట్టాలని కోరారుతూ.. ప్రతిజ్ఞ చేయాలన్నారు. ప్రతి ఒక్కరు సమాజ హితం కోసం రాఖీ కట్టి కోరుకోవాలని సూచించారు.

### ఆగస్టు 6న రవీంద్రభారతిలో

## గద్దర్ ద్వితీయ వర్ధంతి

మల్కాజ్‌గిరి,: గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి వేదికగా ఆగస్టు 6న జరిగే ద్వితీయ వర్ధంతి వేడుకలకు విద్యార్థులు, మేధావులు, నాయకులు తరలిరావాలని గద్దర్ ఫౌండేషన్ ఫౌండర్, కార్యదర్శి సూర్య కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద శనివారం గద్దరన్న ద్వితీయ వర్ధంతి పోస్టర్ ను గద్దర్ ఫౌండేషన్ సభ్యులు విద్యార్థుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా గద్దర్ ఫౌండేషన్ కార్యదర్శి సూర్యకుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులతో కలిసి గద్దర్ అనేక పోరాటాలు నిర్వహించాలని గుర్తు చేశారు.

## మున్సిపల్ కార్మికులకు ఉచితంగా కిట్ల పంపిణీ

షాద్‌నగర్, : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళికలలో భాగంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో 166 మంది మున్సిపల్ కార్మికులకు శనివారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లిశంకర్ ఉచితంగా కిట్టులను పంపిణీ చేసినట్లు తెలియజేసారు. అనంతరం 9వార్డులో 40 లక్షల రూపాయలతో మల్లికార్జున్ కాలనీ లో పార్కు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్శంకుస్థాపన చేసినట్లు తెలియజేసారు.

## షాద్ నగర్ మున్సిపల్ వార్డులలో ఎమ్మెల్యే పర్యటన

రాజేంద్రనగర్, : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటించారు. వార్డులలో నెలకొన్న పలు సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయా వార్డుల్లో పర్యటించిన ఆయన సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి కౌన్సిలింగ్ ఇచ్చిన బాలానగర్ సీఐ



కూకట్‌పల్లి, : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి చదువుల ఒత్తిడిని తట్టుకోలేక పాఠశాల నుంచి పారిపోయిన ఓ 12 ఏళ్ల బాలికను బాలానగర్ సీఐ నర్సింహారాజు రక్షించి, ఆమె తల్లికి అప్పగించారు. ఈ సంఘటన శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ క్రమంలో అటుగా వెళ్తున్న సీఐ నర్సింహారాజు ఫుట్‌పాత్‌పై రోదిస్తూ వెళ్తున్న బాలికను గమనించి ఆపారు. ఆమెతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బాలిక తల్లికి అప్పగించారు.

## సిపిఐ 24వ జిల్లా మహాసభలను

# జయప్రదం చేయండి



**తుగ్గలి:** కర్నూలు జిల్లాలో ఈనెల 9,10,11వ తేదీలలో జరిగే 24వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని తుగ్గలి మండలంలో సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ ఆధ్వర్యంలో మండల సిపిఐ నాయకులు వాల్ పోస్టర్లను శుక్రవారం రోజున విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నబి రసూల్ హాజరై భారత కమ్యూనిస్టు పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిత్యం పోరాటం చేస్తుందని,అనేక ఉద్యమాలు చేపట్టి భూములు లేని నిరుపేదలకు భూములు పంచిన చరిత్ర అని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుందని మండల కార్యదర్శి సుల్తాన్ పిలుపునిచ్చారు. మూడు రోజులపాటు జరిగే సిపిఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ సోదరులందరూ పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు వెంకటేశ్వర్లు,వీరారెడ్డి,మద్దిలేటి, నరేంద్ర,వినోద్,టైలర్ పీరా మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఈ చాలన్ కేసులు పెండింగ్ ఉన్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్.. ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్



**సిద్దిపేట** రాజీవ్ రహదారి పొన్నాల వై జంక్షన్ వద్ద సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ విజయ్ భాస్కర్, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి రాజీవ్ రహదారి పొన్నాల వై జంక్షన్ వద్ద ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాల గురించి తనిఖీ నిర్వహించగా గత కొన్ని రోజుల నుండి ఈ చాలన్ కేసులు ఓవర్ స్పీడ్, విత్ఔట్ సీట్ బెల్ట్, విత్ఔట్ సీట్ హెల్మెట్, త్రిబుల్ రైడింగ్. పెండింగ్ ఉన్న వాహనాలు గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 450 వాహనాలపై, పెండింగ్ ఉన్న ఈ చాలన్ కేసులు గుర్తించి,వాహనాల యజమానులుతో పేటీఎం, ఈ చాలన్ ఆన్లైన్ యాప్ ద్వారా జరిమానా కట్టించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపి సుమన్ కుమార్ మాట్లాడుతూ

తరచుగా ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాల గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. 3 కానీ అంతకంటే ఎక్కువ ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులు వారి ఫోన్ నెంబర్లకు మెసేజ్ వస్తుంది. అది చూసుకొని వెంటనే పేటీఎం, మీసేవ, ఫోన్ పే, ఈ చాలన్ ఆన్లైన్ యాప్ ద్వారా, బ్యాంకు ద్వారా ఆన్ లైన్ లో జరిమానా చెల్లించాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించి నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించే క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణ గురించి అధిక వేగంగా మరియు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పంపిణీసర్పంచ్ అన్వర్ భాష...టిడిపి సీనియర్ నాయకులు మనోహర్ చౌదరి



**పత్తికొండ/ తుగ్గలి** తుగ్గలి మండలం రాతన గ్రామంలో వితంతువులకు నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ ను లబ్ధిదారులకు సర్పంచ్ అన్వర్ భాష,టిడిపి సీనియర్ నాయకులు మనోహర్ చౌదరి చేతుల మీదుగా పంపిణీ నిర్వహించారు, అనంతరం టిడిపి సీనియర్ నాయకులు మనోహర్ చౌదరి మాట్లాడుతూ, పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంటబీమా, ఉచిత ఇసుక, పెంచిన పెన్షన్లు, ఆరోగ్యశ్రీ. పిహెచ్ సిల్లో మెరుగైన సేవలు విద్యార్థులకు తల్లికి వందనం, స్కూళ్ల ఆధునికీకరణ, మహిళలకు డ్వాక్రా బలోపేతం, ఉచిత రేషన్, మహిళా భద్రత, యువతకు స్కిల్‌డెవలప్మెంట్, ఉద్యోగ అవకాశాలు, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి. స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ సెక్రెటరీ శివ, వీఆర్వో నాగేంద్ర,వెరిఫై అసిస్టెంట్ జయరాముడు, టిడిపి నాయకులు ఈరన్న స్వామి, సంజీవ, మైరాముడు, లక్ష్మన్న, రాతన కొత్తూరు నాగేష్, భాష, తదితరులు

# అన్నదాత సుఖీభవ విధుల విడుదల

### - మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర



**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం)** వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం లో పీఎం కిసాన్ సమ్మన్ నిధి అన్నదాత సుఖీబవ పథకం 20 వ విడత విడుదల కార్యక్రమం లో మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్, బీజేపీ జాతీయ నాయకులు బీపీ ప్రతాప్ రెడ్డిలు శనివారం పాల్గొన్నారు. .ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పీఎం నరేంద్ర మోడీ నాయకత్వం లో కేంద్రం రైతులకు 20 దపాలుగా నిధులు ఇవ్వడం శుభపరిణామన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా అదనపు సహాయం అందిస్తున్నారని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షాపాతీ అని ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమం లో కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు రైతులు పాల్గొన్నారు

## ఇంటికి వెళ్లి వితంతు ఫించన్ అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**బద్వేలు** జమ్మలమడుగు మండలం, గూడెంచెరువు గ్రామంలో ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో సీఎం కాసేపు ముచ్చటించి సమస్యలు తెలుసుకున్నారు. ఆమె పెద్దకుమారుడు వేణుగోపాల్‌కు చెందిన చేనేత మగ్గాన్ని సీఎం పరిశీలించారు. 1వ తరగతి చదవుతున్న తన ఆరేళ్ల కుమారుడు హర్షవర్ధన్‌కు తల్లికి వందనం కింద లబ్ధి చేకూరిందని వేణుగోపాల్ సీఎంకు తెలిపారు. అనంతరం అలివేలమ్మ చిన్నకుమారుడు, ఆటోడ్రైవర్ జగదీష్‌తో మాట్లాడారు. అదే ఆటోలో సీఎం చంద్రబాబు వేదిక వరకు ప్రయాణించిన ముఖ్యమంత్రి వారి కుటుంబ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

## పత్తికొండలో అన్న క్యాంటీన్‌కు ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ భూమి పూజ



**పత్తికొండ** పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో 65లక్షల నిధులతో ప్రతి రోజు ఒక పూటకు 3వందల మందికి పైగా 5 రూపాయలకే ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం అందించాలన తపనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నారని ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ అన్నారు. పత్తికొండ పట్టణంలోని గ్రామ పంచాయితీ సమీపంలో అన్న క్యాంటీన్ కు ఎంఎల్ఏ కే ఈ శ్యాం కుమార్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తెరిచేందుకే అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకు టిఫిన్ ఐదు రూపాయలకు భోజనం అందిస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో అన్న క్యాంటీన్లను నిర్వీర్యం చేసి పేదవాడి కడుపు కొట్టారని అన్నారు. ఇప్పటివరకు పట్టణాలకు, జిల్లా కేంద్రాలకు పరిమితమైన అన్న క్యాంటీన్లను మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయడం చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ,ఎంపీడీవో ,పంచాయతీ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో వార్డు ఆఫీసర్లకు వార్డు కార్యాలయాల ఏర్పాటు

### -కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

### -పలు డివిజన్ లలో పర్యటించిన కమిషనర్



**కరీంనగర్** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని అన్ని డివిజన్లలో వార్డు ఆఫీసర్లకు వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని పలు డివిజన్ లలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యటించారు. శనివారం 10,11 డివిజన్ లకు చెందిన వార్డు కార్యాలయాలను సంధర్శించి తనిఖీ చేశారు. సంబంధిత డివిజన్లకు చెందిన వార్డు కార్యాలయంలో నిల్వ చేసినా ఫర్నిచర్ సామాన్లను తొలగించి వాడుకలోకి తీస్కరావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 11 డివిజన్ పరిదిలోని న్యూ శ్రీనగర్ కాలనీలో నగరపాలక సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన చిల్డ్రన్స్ పార్కును తనిఖీ చేసి పరిశీలించారు. మరో వైపు 12 వ డివిజన్ లో వార్డు కార్యాలయ భవనం తో పాటు 35 వ డివిజన్ సప్తగిరి కాలనీలో ఏర్పాటు చేస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య శాల అధునీకరణ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మహిళా సంఘ భవనాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సంధర్బంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సప్తగిరి కాలనీ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంకు సొంత భవనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధునీకరణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్దం చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. సప్తగిరి కాలనీ మహిళా భవనంలో మరో వార్డు సంబంధించిన ఆఫీసును ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో వార్డు ఆఫీసర్లకు వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీస్కోవాలని అన్నారు. 11,12 డివిజన్లలో కూడ వార్డు కార్యాలయాలను వాడుకలోకి తేవాలని కోరారు. న్యూ శ్రీనగర్ కాలనీలో గల చిల్డ్రన్స్ పార్కులో చెడిపోయిన వాటర్ పౌంటెన్, జిమ్ము పరికరాలను మరమ్మతు చేసి ప్రజలకు వాడుకలోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కులో ఎలాంటి చిన్న చిన్న మరమ్మతులు ఉన్న వాటిని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పోరేటర్ బుచ్చిరెడ్డి నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## నిరాశ్రయ వృద్ధునికి కొండంత భరోసా



**రామగుండం :** గోదావరిఖని పట్టణంలోని ప్రముఖ దేవాలయమైన కోదండ రామాలయం, సింగరేణి ఏరియా హాస్పిటల్ ఎదురుగా నిరాశ్రయుడైన 80 ఏళ్ల కురువృద్ధుడు మల్లయ్య ఎలాంటి దిక్కు లేక మొక్కజొన్న పొత్తులు కాల్చి అమ్ముకొని జీవనం పోషించుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమా కురువృద్ధుడు మల్లయ్య ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తన జీవనోపాధికి కంకుల అమ్ముకుని జీవిస్తున్న దీన పరిస్థితిని అర్థం చేసుకొని పలువురు పుర ప్రముఖుల మధ్య శనివారం ఎండకు వానకు రక్షణగా తన మొక్క జొన్నపొత్తుల అమ్మకనీ విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తద్దనే సదుద్దేశంతో పెద్ద గొడుగును అందజేశారు. ఈ సందర్భంగా వారు 80 ఏళ్ల కురువృద్ధుడు పడుతున్న జీవన ఉపాధి విషయంలో ఇబ్బందులను తెలుసుకున్న భరోసా నసీమా ద్వారా కోదండ రామాలయంలో కొలువై ఉన్న ఆ దేవుడే సంకల్పించి కురువృద్ధుడు మల్లయ్యకు గొడుగు అందజేయించాడని, ఆ దేవుడు నిసహాయులకు చేసే సేవ రూపంలోనే ఉన్నాడని, నిస్సహాయులకు సేవలందిస్తున్న భరోసా స్వచ్ఛంద సంస్థ వారు మరింత ముందుకు వెళ్లాలని, ఆ కోదండ రాముని దయతో భరోసా స్వచ్ఛంద సంస్థ వారికి ఆర్థిక వనరులు చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమాతో పాటు సంఘ సేవకులు కటుకు ప్రవీణ్, బొల్లం మధుబాబు, కళ్యాణ్, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పారమిత వరల్డ్ స్కూల్‌లో ఘనంగా హౌస్ ప్రారంభ వేడుకలు



**కరీంనగర్** స్థానిక అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్ లో హౌస్ ప్రారంభ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పారమిత పాఠశాలల చైర్మన్ డా॥ ఈ .ప్రసాదరావు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు గృహాల వారిగా పతాక ఆవిష్కరణ, క్రీడా ప్రమాణ స్వీకారం, అద్భుతమైన మార్చ్ పాస్ట్‌తో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం హౌస్ ప్రారంభ వేడుకలు లలో భాగంగా విద్యార్థులను ధ్యానచంద్ , ఆర్యభట్ట, సి.వి.రామన్ , చాణక్య గృహాలుగా విభజించి , ఈ గృహ ప్రారంభోత్సవ వేడుకలను అట్టహాసంగా చైర్మన్ డా॥ ఈ.ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ హౌస్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమూహచేతన, క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందనీ, విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఇది బాగా దోహద పడుతుందని పారమిత పాఠశాలల్లో గత 30 ఏళ్లుగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నాం అని పేర్కొన్నారు. హెడ్ బాయ్ ,హెడ్ గర్ల్ ప్రతీ గృహానికి క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్, అసెంబ్లీ , సిసిఏ,స్పోర్ట్స్ క్యాప్టెన్ లను ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారనీ, ఈ గృహాలలోని విద్యార్థులు బృందాలు గా ఏర్పడి సాంస్కృతిక అంశాలు,క్రీడా అంశాలలో పోటీ పడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన , వి.యు.యం.ప్రసాద్ , వినోద్ రావు ,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ హౌస్ కన్వీనర్ కె.శ్రీనివాస్ ,పి.ఈ.టీ లు జెట్టి శ్రీనివాస్ ,టి.శ్రీధర్ ,అశోక్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే 'ఆపరేషన్ సింధూర్'

### - తమ్మినేని వీరభద్రం




**కొత్తగూడెం** ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌పై చేసిన దాడిని బీజేపీ తన రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటుందని, పెహల్గాం దాడిలో పాల్గొన్న వాళ్లలో ఎంత మంది పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపారో కేంద్ర ప్రభుత్వం చెప్పలేకపోతుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ పై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రం వద్ద సరైన సమాధానం లేదన్నారు. ప్రధాని మోదీ తన అనుకూల మీడియాతో ప్రపంచానికి అబద్ధాలు వల్లెవేశారని కానీ అంతర్జాతీయ ఛానెళ్లు భారత ప్రభుత్వ మీడియాను అవహేళన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ హిందూ ? ముస్లింలను రెచ్చగొడుతూ వక్ర బుద్ధిని చూపిస్తున్నాయని దుయ్యబట్టారు. భారత్ ? పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రచారం చేసుకుంటుంటే అది నిజామా? అబద్ధమా? అని విపక్ష సభ్యులు అడిగితే సమాధానం చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఇది మోదీ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ముస్లిం, క్రిస్టియన్ ఓట్లను తగ్గించడమే లక్ష్యంగాట్రంప్ మోదీకి మిత్రుడైనప్పటికీ 25 శాతం టారిఫ్ వేయడంలో వెనుకంజ వేయడం లేదన్నారు. ప్రస్తుతం బ్రిటన్‌తో జీరో టారిఫ్ తో మోదీ ఒప్పందం చేసుకున్నారని, ఇది భవిష్యత్‌లో వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, వస్తువులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్‌లో ఓటర్ల తొలగింపు పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని, ఈసీ, బీజేపీ వ్యవహరిస్తున్న తీరును సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్ ఓట్లను తగ్గించడమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తుందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యారని, ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనన్నారు. స్థానిక ఎన్నికలలో ప్రస్తుతం ఒంటరిగా వెళ్లే ఆలోచనలో ఉన్నామని, అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బాధ్యత తీసుకోవాలిసీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని, ఏపీలో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తీసుకురావడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రస్తుత ప్లాన్‌తో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ తో భద్రాచలం కు తీవ్ర ముప్పు పొంచిఉందని, భద్రాద్రి దేవాలయం కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని నిజమైన అర్హులకే ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై బీజేపీ దృష్టి సారించి అమలు పరిచే విధంగా కేంద్రంపై బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఒత్తిడి తేవాలన్నారు. సీతారామ ప్రాజెక్ట్ కు జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఇప్పటికీ నాలుగు సార్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారని ఎద్దేవా చేశారు. పాత డిజైన్ ప్రకారమే ప్రాజెక్ట్ నిర్మించి ఈ ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా రైతులతో కలిసి అవసరమైతే ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారి రవి కుమార్, జిల్లా కార్యదర్శి మెచ్చ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యలమంచిలి రవికుమార్, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, ఏ జే రమేశ్, ఎం.జ్యోతి, కారం పుల్లయ్య, ఎం బీ.నర్సారెడ్డి, లక్కి బాలరాజు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో దోమల నివారణకు డ్రోన్ ద్వారా మందు పిచికారీ



**శ్రీశైలం** ఆత్మకూరు తాలూకా పరిధిలోని శ్రీశైలం లో శుక్రవారం రోజున కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదికారి ఆదేశాల మేరకు కాలానుగుంగా సమాజంలో సంబవించేటటువంటి దోమల ద్వారా వచ్చే భయకంరమైన మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, చికెంగున్య, మెదడు వాపు వంటి వ్యాధులనివారణ కొరకు సర్వసాధారనంగా ఏంటిలాస్వల్ ఆపరేషన్, అంబెట్ స్ప్రేయింగ్, పవర్ స్ప్రేయింగ్ ద్వారా నిర్వహిస్తారు. కానీ మన శ్రీశైలం లో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున ఏంటి లాస్వల్ ఆపరేషన్ డ్రోన్ మిషన్ ద్వారా ఏనుగు చెరువుకట్ట, డోభి ఘాట్ గంతామఠం, కోనేరు, గురుసదన్, మల్లమ్మ కన్నీరు, మొదలగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో స్ప్రే నిర్వహించారు. ఈ వినూత్న కార్యక్రమంనకు జిల్లా మలేరియా ఆదికారి సి. చంద్రశేఖర్, మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ క్రిష్ణ రెడ్డి, ఎంతో శ్రమించి డియం ఒ హెచ్ ఓ, రవి మరియు ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్. శ్రీవాణి శ్రీశైలం దేవాలయం సిబ్బంది ఏ ఇ ఓ మల్లికార్జునరెడ్డి, సూపరిడెంట్ రాధాకృష్ణ పి హెచ్ సి శ్రీశైలం సి హెచ్ ఓ సుబ్బారాయుడు, మరియు శ్రీశైలంలోని ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు సమక్షంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.



# కియారా అద్వానీ

## బికినీలో కియార అందాల ఆరబోత

కియారో అద్వానీ మరో అందాల ఫీస్ట్ ఇవ్వబోతోంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ తో కలసి వార్ 2 మూవీలో ఆమె కూడా నటిస్తోంది. హిందీలో ఆవన్ జావన్ పేరుతో... తెలుగులో ఊపిరి ఉయ్యాల అంటూ సాగే రొమాంటిక్ సాంగ్ రిలీజ్ అయింది. ఈ పాట ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తోంది. పాట లిరిక్స్ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఇటలీ లొకేషన్లలో సాంగ్ షూట్ చేశారు. అంతకంటే ముఖ్యంగా... ఈ సాంగ్ లో కియారా బికినీలో అందాలు ఆరబోసింది. యూత్ కళ్ళు తిప్పుకోలేనంతగా అందాలను ఆస్వాదిస్తున్నారు. ఈ సాంగ్ లో కియారా ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.

# 70 లక్షల బ్యాగ్ పోగొట్టుకున్న నటి



ఊర్వశి రౌటెలా.. అటు బాలీవుడ్లో, ఇటు టాలీవుడ్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా పాపులర్ అయిన నటి. తెలుగులో ఆమె వాల్తేరు వీరయ్య, డాకు మహారాజ్ లాంటి చిత్రాల్లో ప్రత్యేక గీతాల్లో నటించింది. సోషల్ మీడియాలో బాగా పాపులర్ అయిన ఊర్వశి.. ఇటీవల రూ.70 లక్షల బ్యాగ్‌ను పోగొట్టుకుందట. లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయంలో తన బ్యాగు చోరీకి గురైనట్లు ఆమె వెల్లడించింది. గత నెలలో ఊర్వశి ప్రతిష్టాత్మక గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ 'వింబుల్డన్'కు హాజరైంది. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో తన బ్యాగ్ పోగొట్టుకున్నట్లు ఆమె తెలిపింది. తన లగ్జరీ జ్యువెలరీ ఉన్న బ్యాగ్ అది అని.. దాని విలువ రూ.70 లక్షలని ఊర్వశి సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. వింబుల్డన్ మహిళల ఫైనల్‌కు సెలబ్రెటీ గెస్ట్‌గా హాజరై అనంతరం గాట్విక్ విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత అక్కడే తన బ్యాగ్ పోయిందని ఊర్వశి తెలిపింది. ఈ ఘటనపై ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ.. విమానాశ్రయ సిబ్బంది నుంచి తగిన సహకారం అందలేదని ఊర్వశి వాపోయింది. గాట్విక్ ఎయిర్‌పోర్ట్ వర్గాల నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని ఆమె చెప్పింది. ఊర్వశి ఇలా విలువైన వస్తువులు పోగొట్టుకోవడం ఇది తొలిసారి కాదు. 2023లో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ సమయంలో ఆమె బ్యాగ్ సహా రూ. 45 లక్షల విలువైన వస్తువులు పోగొట్టుకుంది. మరో సందర్భంలో తన కస్టమైజ్డ్ లగ్జరీ ఐఫోన్ చోరీకి గురైనట్లు ఆమె వెల్లడించారు. తాజా ఉదంతం నేపథ్యంలో ఊర్వశికి ఎప్పుడూ ఏదో ఒక వస్తువు పోగొట్టుకోవడం అలవాటా అని నెటిజన్లు కౌంటర్లు వేస్తున్నారు.




# అతడికి అవార్డివ్వకపోవడం అన్యాయం

జాతీయ అవార్డులు ప్రకటించినపుడల్లా.. కొన్ని పురస్కారాల విషయంలో విమర్శలు రావడం, భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం మామూలే. ఈ పురస్కారాల్లో అందరూ అమితాసక్తిని ప్రదర్శించేది ఉత్తమ నటుడి విషయంలోనే. కొన్నిసార్లు ఆ పురస్కారం సరైన నటుడికే దక్కిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతాయి. కొన్నిసార్లు అభ్యంతరాలు తప్పవు. ఈసారి జవాన్ సినిమాకు గాను షారుఖ్ ఖాన్‌కు అవార్డు ఇవ్వడం పట్ల ఎక్కువ వ్యతిరేకతే వస్తోంది. షారుఖ్ గొప్ప నటుడనడంలో సందేహం లేదు. జాతీయ అవార్డు ఇవ్వాల్సి ఉండి, ఇవ్వని పాత్రలు తన కెరీర్లో ఉన్నాయి. కానీ జవాన్ లాంటి సగటు కమర్షియల్ సినిమాలో ఆయన అంత గొప్పగా నటించాడు అనడానికి ఏమీ లేదు. ఇలాంటి పెర్ఫామెన్సులు షారుఖ్ నుంచి బోలెడు చూశాం. పోటీలో ఎన్నో గొప్ప పెర్ఫామెన్సులు ఉండగా.. జవాన్‌లో విజయ్ పాత్రకు గాను షారుఖ్‌కు జాతీయ ఉత్తమ నటుడి పురస్కారం ఇవ్వడం పట్ల ఎక్కువగా వ్యతిరేకతే వస్తోంది. గత ఏడాది కాలంలో వివిధ భాషల్లో అద్భుతం అనిపించే లీడ్ పెర్ఫామెన్సులు చాలానే ఉన్నాయి. వాటిలో ముందు చెప్పుకోవాల్సింది ది గోట్ లైఫ్: ఆడుజీవితంలోని పృథ్వీరాజ్ సుకుమారన్ పెర్ఫామెన్స్ గురించే. ఇందులో నజీబ్ అనే పాత్రలో మామూలుగా నటించలేదు పృథ్వీరాజ్.

ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లి అక్కడ మోసపోయి బానిస బతుకు అనుభవించి.. అక్కడి నుంచి తప్పించుకుని ఎడారిలో నానా కష్టాలు పడి.. మృత్యు అంచులదాకా వెళ్లి చివరికి అక్కడ్నుంచి బయటపడ్డ ఒక సాధారణ వ్యక్తి కథ ఇది. పృథ్వీరాజ్ నాలుగేళ్లకు పైగా సమయం వెచ్చించి ఈ చిత్రం కోసం పడ్డ కష్టం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఏకంగా 31 కిలోల బరువు తగ్గి.. చిక్కి శల్యమైన రూపంలో తెరపై కనిపించడం వెనుక ఎంత కష్టం దాగి ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక నజీబ్ పాత్రలో పరిణామ క్రమాన్ని తెరపై కళ్లకు కట్టేలా చూపిస్తూ పృథ్వీరాజ్ అందులో జీవించిన విధానం గురించి ఎంత చెప్పినా తక్కువే.


# భగవంత్ కేసరికి జాతీయ గౌరవం




71 జాతీయ అవార్డుల్లో భగవంత్ కేసరికి గౌరవం దక్కింది. ఉత్తమ తెలుగు చిత్రంగా పురస్కారం దక్కించుకుని బాలయ్యకు మరో మైలురాయి అందించింది. అమ్మాయిలను చదివించాలి, స్వశక్తులుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలి అనే సందేశంతో దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ ఎమోషనల్ డ్రామా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించింది. ఆ టైంలో లియో రూపంలో ఎదురైన పోటీని తట్టుకుని భారీ వసూళ్లు రాబట్టింది. ఇప్పుడు ఏకంగా నేషనల్ అవార్డు అంటే నిర్మాత సాహు గారపాటితో పాటు టీమ్ మొత్తానికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చే విషయమే. ముఖ్యంగా బాలయ్య అభిమానులకు.భగవంత్ కేసరికి ఇవ్వడం వెనుక ప్రధాన కారణం సినిమాలో ఉన్న ట్రూ ఎమోషన్. కొన్ని మాస్ ఎలిమెంట్స్ ఉన్నప్పటికీ బాలయ్య రెగ్యులర్ స్టైల్ లో కాకుండా అనిల్ రావిపూడి హీరో వయసుకు తగ్గ పాత్రను డిజైన్ చేసి గొప్పగా చూపించాడు. శ్రీలీలతో స్క్రీన్ మీద చూపించిన బాండింగ్ మహిళలను ఆకట్టుకుంది. పేరుకు కాజల్ అగర్వాల్ బాలకృష్ణకు జోడిగా ఉన్నా అవసరం లేని పాటలు పెట్టి సోల్ ని చంపలేదు. ఇన్ని జాగ్రత్తలు తీసుకోబట్టే పలు స్కూళ్ళు కళాశాలల్లో ఈ సినిమాని స్క్రీన్ చేసిన దాఖలాలు ఉన్నాయి. అరవై కోట్లకు పైగా వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ నమోదు చేసుకుంది. నిజానికి గతంలో బాలకృష్ణ నటించిన కొన్ని సినిమాలకు జాతీయ అవార్డు రావాల్సింది. భైరవ ద్వీపం, ఆదిత్య 369, జననీ జన్మభూమి, సీతారామకళ్యాణం లాంటి వాటికి అభిమానులు ఆశించారు. కానీ జరగలేదు. ఇన్నేళ్లకు రావడం సంతోషించాల్సిన విషయమే. బాలకృష్ణకు గత మూడేళ్ళగా మంచి దశ నడుస్తోంది. ఒకపక్క నాలుగు బ్లాక్ బస్టర్లు పడ్డాయి.

# ఆ సాంగ్‌ను కష్టంగా ఒప్పుకున్నా: ప్రియాంక చోప్రా

రామ్ లీలా సినిమాలో ప్రియాంక చోప్రా రామ్ చాహే లీలా అనే ఐటమ్ సాంగ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ సాంగ్ అప్పట్లో బ్లాక్ బ్లస్టర్ హిట్ గా నిలిచింది. మూవీ సక్సెస్ కు ఈ సాంగ్ కూడా ఓ కారణమే. లేటెస్ట్ గా ఈ సాంగ్ కు సంబంధించిన ఓక్లిప్ ని, ఆ నాటి జ్ఞాపకాలను ప్రియాంక చోప్రా సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ సాంగ్ కోసం డైరెక్టర్ సంజయ్ లీలా నన్ను సంప్రదించినపుడు నేను చేయగలనా అనుకున్నాను. కష్టంగానే ఈ పాటకు ఓకే చెప్పాను. సెట్ లో డైరెక్టర్ నాకు బాగా ధైర్యం చెప్పాడు. పాటలోని ప్రతీ పదానికి అర్థం వివరిస్తూ.. హావ భావాల దగ్గర నుంచి డ్యాన్స్ మూమెంట్స్ గురించి వివరించేవారు. కష్టంగా ఓకే చెప్పినా.. నాకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ జ్ఞాపకాలన్నీ ఎప్పటికీ గుర్తుంటాయి అంటూ తన ఇన్ స్టా అకౌంట్ లో రాసుకొచ్చింది. ఇక రామ్ లీలా సినిమా విషయానికొస్తే 2013లో విడుదలైన ఈ సినిమా అప్పట్లోనే రూ.200కోట్లకు పైగా వసూళ్లను సాధించి బ్లాక్ బ్లస్టర్ హిట్ గా నిలిచింది. రణ్ వీర్ , దీపికా పదుకొణె జంటగా నటించిన ఈ సినిమాకి సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వం వహించారు.



# తండేల్ వెబ్ వెర్షన్.. అరేబియా కడలి?



ఒకే ఆలోచన ఇద్దరికి రావడం మాములే. క్రియేటివ్ ఫీల్డ్ లో తరచుగా ఇది జరుగుతూ ఉంటుంది. కొన్ని వివాదాలు అయిన సందర్భాలు ఉన్నాయి. కొన్ని గుర్తుపట్టకుండా మాయమైపోవడం ఎప్పటికీ ప్రపంచానికి తెలియవు. కొన్ని ఎటూ తప్పించుకునే ఛాన్స్ లేక బయటపడతాయి. మొన్న ఫిబ్రవరిలో విడుదలైన తండేల్ నాగచైతన్యకు మొదటి వంద కోట్ల గ్రాసర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. వరస ఫ్లాపులతో సతమతమవుతున్నప్పుడు ఈ సినిమా రూపంలో తనకో పెద్ద ఊరట దక్కింది. హీరోయిన్ సాయిపల్లవి, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం లాంటి ఆకర్షణలు జనాన్ని మెప్పించుకుని మెచ్చుకునేలా చేశాయి. ఇదంతా గతం.వచ్చే వారం అమెజాన్ ప్రైమ్ లో అరేబియా కడలి అనే వెబ్ సిరీస్ రాబోతోంది. సత్యదేవ్ ప్రధాన పాత్ర పోషించగా ఆనంది ఫిమేల్ లీడ్ గా చేసింది. ట్రైలర్ చూస్తే తండేల్ గుర్తు రాకుండా ఉండటం అసాధ్యం. శ్రీకాకుళం జాలర్లు పొరపాటున సముద్రంలో పాకిస్థాన్ ఆర్మీకి చిక్కడం, అక్కడ జైల్లో నానా నష్టాలు పడటం, వాళ్ళ కుటుంబాలు న్యాయం కోసం ఢిల్లీకి వెళ్లడం ఇదంతా అరేబియా కడలో ఉంది.

పాక్ పోలీస్ వ్యాన్ లో హీరో బృందం వెళ్తున్నప్పుడు దాడి జరిగే ఎపిసోడ్ కూడా రెండింట్లో ఒకేలా కనిపిస్తోంది. ఇన్ని సారూప్యతలు చూసి చైతు ఫ్యాన్స్ సైతం షాక్ తింటున్నారు. ఇదేంటని సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. నిజానికి ఈ అరేబియా కడలిని చింతకింది శ్రీనివాస్ అనే జర్నలిస్టు రాసిన పుస్తకం ఆధారంగా తెరకెక్కించారు. క్రిష్ దీనికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ కాగా వివి సూర్యకుమార్ దర్శకుడు. తండేల్ తీస్తున్న టైంలో కొంత కాంట్రావర్సీ రాగా ఈ ఘటనలో నిజమైన బాధితులుగా ఉన్న వాళ్లకు రాయల్టీ చెల్లించి గీతా ఆర్ట్స్ హక్కులు కొందనే ప్రచారం ఆ మధ్య జరిగింది.

# పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

**- మహిళల కోసం మంథని సమీపంలో ప్రత్యేక పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు కృషి**

**- ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని ( ప్రశ్న న్యూస్)** పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐ.టి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ,మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డుల జారీ చేయాలని ప్రతిపక్షంలో అనేక సందర్భాలలో ధర్నాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందనన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు నూతన రేషన్ కార్డులతో పాటు 50 నుంచి 60 రూపాయల విలువ చేసే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు.రేషన్ ద్వారా దొడ్డు బియ్యం సరఫరా చేయడం ద్వారా రీసైక్లింగ్ గురై అక్రమార్కులు మాత్రమే బాగు పడ్డారని,నేడు సన్న బియ్యం సరఫరా పేద ప్రజలకు ఉపయోగ పడుతుందన్నారు.ప్రతి కుటుంబానికి సగటున నెలకు 1200 రూపాయల విలువ గల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు.రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ కార్యక్రమం సక్రమంగా చేయాలన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం కోసం పెద్ద ఎత్తున ఆదర్శ పాఠశాలలను మన హయాంలో ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు.వేములవాడ రాజన్న, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి,సమక్క సారలమ్మ జాతర వెళ్లడానికి,రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ బస్సుల్లో ప్రభుత్వం సౌకర్యం కల్పించిందన్నారు.ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణించే మహిళలకు ఇప్పటి వరకు 200 కోట్ల పైగా జీరో టికెట్లు జారీ చేసి 6680 కోట్ల రూపాయలు మహిళల తరఫున ప్రభుత్వం చెల్లించిందన్నారు.పేద ప్రజల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాల పథకం డబ్బులను గత ప్రభుత్వం జమ చేయ లేదని మంత్రి విమర్శించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమం మళ్ళీ ప్రారంభించామన్నారు.మహిళలు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్క్ మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు.మహిళలకు వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు వీ-హబ్ ఉప కేంద్రం పెద్దపెల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద డైయిరీ, పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు.మహిళలకు మంథని లో కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్నామని, రాబోయే కాలంలో కొన్ని కంపెనీలను ఇక్కడ ఏర్పాటు ప్రతిపాదనలు ఆలోచిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టామన్నారు.రైతు సోదరులకు ఒకే సంవత్సరంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామన్నారు.9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రైతు భరోసా సొమ్ము విడుదల చేశామన్నారు.ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచామని, మొదటి సంవత్సరంలో 60 వేల నిరుద్యోగ యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు పంపిణీ చేశామన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు ఉపాధి కల్పించాలని గతంలో ఎన్నడు లేని విధంగా భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం జరిగిందన్నారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు.మంథని నియోజకవర్గ పరిధిలో మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు.చివరి లబ్ధిదారుడి వరకు ఇల్లు చేరేలా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని, ప్రతి సంవత్సరం నూతనంగా ఇండ్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు.ఇండ్ల స్థలాలు లేని నిరు పేదలకు ప్రభుత్వ భూములను కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించే సంకల్పం చేస్తున్నామని అన్నారు. అడవి సోమన పల్లి లో 200 కోట్లు ఖర్చు చేసి కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉండేలా ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు పెంచామన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. గత 20 నెలల కాలంలో ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రభుత్వం మహిళలకు అందించిన ప్రాధాన్యత పై సంబరాలు చేసుకుంటూ భవిష్యత్తులో మహిళల అభ్యున్నతికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి మహిళా శక్తి సంబరాలు జరుపుకుంటున్నామన్నారు.జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డుల ద్వారా 25 వేల పైగా ప్రజలకు లబ్ధి పొందనున్నారని తెలిపారు.రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని,ప్రజలు నేరుగా ప్రజా పాలన కేంద్రాలు,మీ సేవా సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు రామగిరి, మంథని, ముత్తారం,కమాన్ పూర్ మండలాలకు చెందిన 2389 స్వశక్తి మహిళా సంఘాలకు 2 కోట్ల 37 లక్షల వడ్డీ రాయితీ చెక్కు, సహజంగా మరణించిన 17 మంది సంఘ సభ్యులకు 14 లక్షల 66 వేల 344 రూపాయల లోన్ బీమా చెక్కు,




ప్రమాదవశాత్తు మరణించిన ఒక మహిళా సంఘ సభ్యురాలి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు, 385 శివశక్తి మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా మూడు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.అంతకుముందు మంథని పట్టణం లో పెట్రోల్ బంక్ ఏరియా ,పెద్దపల్లి రోడ్డు, గోదావరిఖని రోడ్డులో 6 కోట్ల 70 లక్షల రూపాయలతో నెలకొల్పిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను, రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో 2 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో కల్వచర్ల నుంచి లోంక కేశారం వరకు నిర్మించిన సిసి రోడ్డు ను మంత్రి ప్రారంభించారు.మంథని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంథని పట్టణంలో 20 కోట్ల 50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే 410 ఇందిరమ్మ ఇండ్ల పైలాన్, 7 గ్రామాలలో కోటి 40 లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవనాలకు, ఎక్లాస్పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2 కోట్ల 70 లక్షలతో నూతనంగా నిర్మించబోతున్న బాయ్స్ హాస్టల్ భవనానికి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సింగరేణి సిఎస్ఆర్ నిధుల కింద పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే క్యూఆర్ కోడ్ పుస్తకాలు పంపిణీ చేసారు. అటవీశాఖ%ల% మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్,ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్,ఎంపిడిఓ, సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి నితిన్ గట్కరిని సన్మానించిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** కేంద్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి నితిన్ గట్కరి కి ఘనంగా వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. తిరుపతి పర్యటన నిమిత్తం విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తిరిగి వెళ్లుతున్న సందర్భంగా కేంద్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి నితిన్ గట్కరి ని రేణిగుంట విమానాశ్రయం నందు మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్, శ్రీకాళహస్తి ఆర్డీఓ తో కలిసి శ్రీకాళహస్తి కే ప్రసిద్ధి చెందిన కలంకారి శాలువాతో సన్మానించి,శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవారి చిత్రపటం అందించిన గౌరవంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. అలాగే టిడిపి నాయకులు బిజెపి నాయకులు నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి కేంద్రమంత్రికి గడ్కరీకి వినతి పత్రం అందించారు.

## రైతులకు అన్నదాత సుఖీభవ పథకం




**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ చెక్కు రైతులకు అందజేత జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రైతులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, వ్యవసాయ శాఖ జెడి ప్రసాద్ ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు.

తొలుత రైతుల కోసం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెలెను ఎమ్మెల్యే,కలెక్టర్ పరిశీలించి అక్కడ రైతులు సమస్యలపై చర్చించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన వివిధ రకాల పండ్లతో ఆకర్షణీయమైన ప్రదర్శనను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ వేదిక వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు పాలాభిషేకం చేసి చంద్ర దాత సుఖీభవ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి చెక్క ను రైతులకు ఎమ్మెల్యే, కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర గ్రీనరీ బ్యూటిఫికేషన్ సంస్థ చైర్మన్ సుగుణమ్మ, ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, శ్రీకాళహస్తి ఏడి రమేష్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ స్థానిక నాయకులు తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి, కంటా రమేష్, చెంచయ్య నాయుడు,, మునిరాజా నాయుడు, చలపతి నాయుడు, పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి అమ్మా....
## మా పెండింగ్ బిల్లులు ఇప్పించండి

- గత 20 నెలలుగా పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు
- ప్రజా సంక్షేమం కోసం చేసిన పనుల బిల్లుల మంజూరు ఎప్పుడు?
- పెండింగ్ బిల్లుల చెల్లింపుతోనే మా సమస్యల పరిష్కారం
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఇచ్చిన హామీకి మోక్షం లేదు
- -తాజా మాజీ సర్పంచుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు : అక్కెనపల్లి కరుణాకర్




**సిరిసిల్ల,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాజీ సర్పంచుల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్ మాట్లాడుతూ, 2019-24 మధ్య సర్పంచులు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పటికీ చెల్లించకపోవడం దారుణమని విమర్శించారు.రైతు వేదికలు, స్మశానవాటికలు,డంపింగ్ యార్డులు,పల్లె ప్రకృతి వనాలు,మహిళా సంఘ భవనాలు,సీసీ రోడ్లు,హైమాస్ లైట్లు, మిషన్ భగీరథ పనులు వంటి పలు ప్రాజెక్టులను సర్పంచులు పూర్తి చేసినప్పటికీ, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వారు తీవ్ర అప్పుల్లో కూరుకుపోయారని ఆయన తెలిపారు.పెండింగ్ బిల్లుల కోసం సర్పంచులు పాదయాత్రలు, ధర్నాలు,రాస్తారోకోలు చేసినా సమస్య పరిష్కారం కాలేదని, ఆత్మహత్యలు కూడా జరుగుతున్నాయని కరుణాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క ఇచ్చిన హామీ నెరవేరలేదని గుర్తుచేశారు.జనహిత పాదయాత్రలో మీనాక్షి నటరాజన్ గ్రామాల్లో సర్పంచుల సమస్యలు తెలుసుకొని,రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గున్నాల లక్ష్మణ్, ఆరే మహేందర్, జిల్లా అధ్యక్షులు దుమ్మ అంజయ్య, ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్,రవి నాయక్, రాస్తూరి రాజేష్,చిట్నేని శ్రీనివాసరావు తదితర తాజా మాజీ సర్పంచ్ లు పాల్గొన్నారు.

## మంథనిలో నేటి ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను వినియోగించుకోండి.

**- ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్**

**మంథని,( ప్రశ్న న్యూస్)** పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ (సోమాజిగూడ) వారి సౌజన్యంతో ఆదివారం మంథని పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించే ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను వినియోగించుకోవాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్ తెలిపారు. ఇట్టి మెగా హెల్త్ క్యాంపును రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేస్తారన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎముకలు,గైనకాలజీ,గ్యాస్ట్రో, గుండె తో పాటు వివిధ విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్ల చే పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఉచితంగా బిపి, జిఆర్‌బిఎస్, ఇసిజి, బిఎమ్‌డి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.కావున మంథని పట్టణ, మంథని ప్రాంత ప్రజలు పరిసర మండలాల ప్రజలు వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న వారు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకొని సద్వినియోగపరచుకోవాలని నల్మాసు ప్రభాకర్ కోరారు.



## దేశాయిపల్లిలో నూతన రేషన్ కార్డులు పంపిణీ



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో శనివారం చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డులు చేశారు.

## మాట నిలబెట్టుకున్న మంత్రి

**- సిసి రోడ్డు ను ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు.**

**- మాజీ సర్పంచ్ ఎండి. మంజూర్**



**మంథని ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత లొంక కేసారం మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎండి.మంజూర్ గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా లొంక కేసారం,కల్వచర్ల గ్రామాలకు సంబంధించి పలు అభివృద్ధి పనులతో పాటు కల్వచర్ల కమాన్ నుండి లొంక కేసారం వరకు సీసీ రోడ్డును మంజూరు చేయవలసిందిగా కోరారు. ఉమ్మడి కల్వచర్ల గ్రామ ప్రజల కోరిక మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు పనులు చేయిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని కల్వచర్ల గ్రామానికి సిసి రోడ్డుకు నిధులు కేటాయించారు. సీసీ రోడ్డు పూర్తయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రెండు గ్రామాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కల్వచర్లతో పాటు లొంక కేసారం గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనుల కోసం మంత్రి శ్రీధర్ బాబును మళ్ళీ కలవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మంథని అభివృద్ధి పై మంత్రికి సిపిఎం,ప్రజాసంఘాల వినతి పత్రం అందజేత.



**మంథని ( ప్రశ్న న్యూస్)** గత బిఆర్ఎస్ ప్రభుత్వ పది సంవత్సరాల పాలన కాలంలో మంథని అభివృద్ధికి నోచుకోలేదని మంథని అభివృద్ధి గురించి మంత్రి శ్రీధర్ బాబు కు సిపిఎం,ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు.మంథని నియోజక వర్గంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశలు కల్పించాలి.గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో మంథని మండలంలో గల కూచిరాజ్ పల్లి, గద్దలపల్లి,కాకర్లపల్లి గ్రామాలలో అసంపూర్తిగా నిర్మించి నిరుపయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు అందించాలి.మంథని బస్సు డిపో లో బస్సుల సంఖ్యను పెంచాలి.గోదావరిఖని నుండి మంథనికి, భూపాల్ పల్లి నుండి మంథనికి,కరీంనగర్ నుండి మంథనికి ప్రయాణీకుల ఇబ్బంది దృష్ట్యా బస్సులను నడపాలి. రాత్రి వేలల్లో బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉండడంలేదు.కరీంనగర్, గోదావరిఖని,భుపాలపల్లి నుండి బస్సులను రాత్రి వేళలో,ఉదయం తరువాత వేళలో బస్సులను నడిపే విధంగా చూడాలి.మంథని డిపో,మంథని బస్సు స్టాండ్ ను అన్ని హంగులాలతో అభివృద్ధి చేయాలి.మంథని పట్టణ సుందరీకరణలో భాగంగా బస్సు డిపో నుండి పాత పెట్రోల్ బంక్ వరకు రోడ్ వెడల్పు చేసి ప్రజల రవాణకు సౌకర్యంగా ఉండే విధంగా చూడాలి.మంథని కేంద్రంలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సబ్ కలెక్టర్ తో పాటు ఏసీపీ పరిధి స్థాయి అధికారులను ఏర్పాటుకు కృషి చేయాలి.మంథని నియోజక వర్గం కేంద్రంలో సూపర్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ కార్యాలయాలలో పూర్తి స్థాయిలో అధికారులను నియమించాలి.మంథని ప్రభుత్వ హాస్పిటల్ లో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది తో పాటు ఎంబిబిఎస్ డాక్టర్లను పేషెంట్ లకు అందుబాటులో ఉండే విధంగా ఇబ్బందులు కలగకుండా చూడాలి.మంథని నియోజక వర్గం కేంద్రంలో వెటర్నరి,అగ్రికల్చర్, నర్సింగ్ కళాశాలల యూనివర్సిటీ లను ఏర్పాటు చేయాలి.జిల్లాల పుర్నర్విభజన అనంతరం మంథని నియోజక వర్గం కేంద్రం నుండి తరలి వెళ్ళిన కార్యాలయాలను తిరిగి మంథనికి తీసుకొని రావాలి.మంథని నియోజక వర్గం ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి మంథని అభివృద్ధి పథంలోకి తీసుకరావాలని మంత్రికి వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడద గణేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబు రవి, ఇరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీహార్‌లో ఎస్ఐఆర్‌పై ప్రత్యేక చర్చ జరపాలి

న్యూఢిల్లీ: బీహార్‌లో ఓటర్ జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై ప్రత్యేక చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అయితే చర్చకు కేంద్ర ప్రభుత్వం ససేమిరా అనడంతో గత పది రోజులుగా పార్లమెంట్ ఉభయ సభలు ప్రతిపక్షాల ఆందోళనతో దద్దరిల్లుతున్నాయి. శుక్రవారం కూడా పార్లమెంట్ ఉభయ సభల కార్యకలాపాలు ప్రారంభమైన నిమిషాల్లోనే సోమవారానికి వాయిదా పడ్డాయి. లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఆ సమయంలో ప్రతిపక్ష పార్టీల సభ్యులు ప్లకార్డులు పట్టుకుని వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. ఎస్ఐఆర్‌పై చర్చించాల్సిందేనని పట్టుపట్టారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. తిరిగి ప్రారంభమైన సభలో వివిధ అంశాలపై చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మాన నోటీసులను తిరస్కరించారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ ఆందోళన కొనసాగించారు. వెంటనే సభను సోమవారానికి వాయిదా వేశారు. బీహార్, ఇతర రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సవరణపై చర్చ కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ప్రతిపక్ష పార్టీలు సంయుక్త లేఖ రాశాయి.

# అక్షరాలకందని అనుభూతుల ప్రతిరూపమో "స్నేహం"

(స్నేహితుల దినోత్సవ సందర్భంగా)





సృష్టిలో మధురమైనది, ప్రేమకు ఆలవాలం, సంతృప్తికి నిలయం, త్యాగానికి ప్రతిరూపమే స్నేహం. ఎల్లలు, అవధులు, పరిమితులు లేనిది స్నేహం. ఈ సృష్టిలో శాశ్వతంగా నిలిచిపోయే బంధమంటే అది ఒక్క స్నేహమే. ఆస్తిపాస్తులతో సంబంధం, బందుత్వం, రక్త సంబంధం, లింగభేదం లేకుండా నిస్వార్థంతో వ్యవహరించే అనురాగ బంధమే స్నేహం. ఎలాంటి సంబంధం లేని వ్యక్తి అయినను ఆపత్కాలంలో నేనున్నానంటు భుజం తట్టి జీవితంలో ప్రతి చోట తోడుండే వాడే స్నేహితుడు. స్నేహం ఎక్కడ మొదలవుతుందో తెలియదు. ఎందుకు అనే ప్రశ్నే రాదు. కష్టమొస్తే కన్నీరు తుడుస్తాడు. సంతోషమొస్తే పంచుకుంటాడు. అమ్మా, నాన్న, అక్కా, చెల్లి, తమ్ముడు ఇలా అన్ని బంధాలను దేవుడే ఇచ్చినను, స్నేహితుడిని మాత్రం మనమే ఎంచుకోవాలి. ఇంతటి మధురమైన అనుబంధం ఉంది కాబట్టే దీనికంటు ఒక రోజును కేటాయించడం ప్రత్యేకతను సంతరించుకుంది స్నేహితుల దినోత్సవం రోజున స్నేహితులంతా ఒక్కచోట చేరి ఒకరినొకరు అభినందించుకుంటు ఆనందంగా గడుపుచు మరుసటి ఏడాది వరకు గుర్తుండిపోయే విధంగా ఎన్నో మధుర జ్ఞాపకాలను మూటగట్టుకుంటుకోవడం విశేషం. మరి ఇంతటి నేపథ్యం ఉన్న స్నేహానికి సంబంధించిన ఎన్నో ఆసక్తికర విశేషాలు తెలుసుకోవడానికి స్నేహితుల దినోత్సవానికి మించిన సందర్భం మరొకటి ఉండదు. శ్రీకృష్ణుడు, కుచేలుడి అనుబందం స్నేహనికి మారుపేరుగా అభివర్ణించారు. తల్లిదండ్రులతో పంచుకోలేని విషయాలను సైతం స్నేహితులతో పంచుకోవడం స్నేహనికున్న గొప్ప ప్రత్యేకత. బాధలు, సంతోషాలను పంచుకోవడమే కాక కష్టమొస్తే తోడుగా ఉంటారు. జీవితంలో మంచి స్నేహితుడు దొరకడం ఎంతో కష్టం, అలాంటి వారిని చేజార్చుకోకుండా ఉండటమే స్నేహితులకిచ్చే నిజమైన విలువ. ప్రతి ఒక్కరి జీవితాల్లో స్నేహితుల పాత్రకు ఎంతో ప్రాధాణ్యత ఉంది. మన సుఖ దుఃఖాలలో నిజమైన స్నేహితుడు ఎప్పుడు మనతో ఉండడంమే కాక ఎలాంటి సంకోచం లేకుండా మనసులోని ఆలోచనలను పంచుకోవడం విశేషం. విద్యార్థి దశలో స్కూల్లు, కాలేజీలు, ఆఫీసులో మనకు చాలా మంది స్నేహితులు అవుతారు. మన కుటుంబంతో కంటే స్నేహితులతో ఎక్కువ సమయం గడుపడం ప్రత్యేకం. ప్రతి రోజు స్నేహితులకు చెందినదే అయినప్పటికి ఆగస్టు మొదటి ఆదివారం నాడు స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటుండడంతో మనం స్నేహనికిచ్చే ప్రత్యేక ప్రాధాణ్యత.

స్నేహమేరా జీవితం !
స్నేహమేరా శాశ్వతం !!
స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలతో
రవికుమార్ సంతోజుబడంగ్ పేట్. రంగారెడ్డి

## బిఆర్ఎస్ నాయకుడు జాంగిర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** రామంతాపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ జాంగిర్ కొద్దిరోజుల క్రితం తన వ్యవసాయ భూమిలో పనిచేస్తున్న సమయంలో ట్రాక్టర్ అదుపు తప్పడంతో చేతికి గాయాలయ్యాయి, ఈ మేరకు ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి జాంగిర్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఎలా జరిగింది అని జాంగిర్ ని అడగగా వారు త్రుటిలో తప్పిన ప్రమాదాన్ని గురించి బండారి లక్ష్మారెడ్డి కి వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వరరావు, సూరారం శంకర్, ఎస్ కే చాంద్ పాషా, సాగర్, రాజు, సర్వే సత్తయ్య, గోపాల్ ,పోసాని పవన్ కుమార్, ఆనంద్ యాదవ్, రాజేష్ యాదవ్, ఆకాష్, తరుణ్, టోనీ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,యువత, మహిళా అభ్యుదయానికి కృషి చేస్తా

- నూతన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి : కౌడగాని పద్మ-వెంకటేష్
- తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా కౌడగాని పద్మ-వెంకటేష్ నియామకం



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, రత్నంపేట గ్రామానికి చెందిన కౌడగాని పద్మ-వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. గత నాలుగేళ్లుగా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంలో చురుకైన పాత్ర పోషించిన ఆమె, తెలంగాణ మహిళా శక్తి అభియాన్ లో విశేషంగా పనిచేయడంతో పాటు ఇందిరా మహిళా ఫెలోషిప్ ప్రోగ్రాంలో తొమ్మిది నెలల పాటు ఇంటర్న్షిప్ పూర్తి చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు.ఆమె సేవలను గుర్తించి ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి కృష్ణ అల్లావేరు, ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చిబ్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జి మహమ్మద్ ఖలీద్, ఇందిరా ఫెలోషిప్ కో-ఆర్డినేటర్లు సల్ల సౌజన్య, శివలాల్ కలిసి పద్మకు రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కౌడగాని పద్మ మాట్లాడుతూ,"యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పదవి నాకు లభించడం చాలా గౌరవంగా భావిస్తున్నాను. ఈ స్థాయికి నన్ను తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన జక్కిడి శివచరణ్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు. అలాగే ఎల్లప్పుడూ మా కుటుంబానికి అండగా నిలుస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,యువత, మహిళల అభివృద్ధికి మరింతగా కృషి చేస్తాను" అని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లాల్లోని పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేసి, పద్మ-వెంకటేష్ కు అభినందనలు తెలియజేశారు.

## బీజేపీ కోసం ఎన్నికల సంఘం ఓట్ల చోరీ

న్యూఢిల్లీ: భారత ఎన్నికల సంఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి నిప్పులు చెరిగారు. బీజేపీ కోసం ఎన్నికల సంఘం ఓట్ల చోరీకి పాల్పడుతోందని విమర్శించారు. ఆ విషయాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని చెప్పారు. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్న రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రస్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని తాము ఎప్పటినుంచో అనుమానిస్తున్నామన్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతోపాటు లోక్‌సభ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయని ఆయన విమర్శించారు.

ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారని, దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే ఈసీ వ్యవహారం బయటపడిందని చెప్పారు. ఆరు నెలలపాటు తాము సొంతంగా దర్యాప్తు జరిపి ఆటంబాంబు లాంటి ఆధారాలను సాధించామన్నారు. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశమే ఉండదని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. బీజేపీ కోసమే ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని, ఇది దేశద్రోహం కంటే తక్కువేం కాదని మండిపడ్డారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ తాము వదిలిపెట్ట బోమని హెచ్చరించారు.

## ముద్దం రవి సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శం

- మధ్యాహ్న భోజనానికి "స్టవ్" అందించిన ముద్దం రవి కి కృతజ్ఞతలు
- మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు : సత్యనారాయణ



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం సజావుగా సాగేందుకు అవసరమైన "స్టవ్" ను అందించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభ్యర్థించగానే ముందుకు వచ్చి అందించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దం రవి కి పాఠశాల కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ముద్దం రవి సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ పేర్కొన్నారు.

## తెలంగాణలో టీడీపీని అణగదొక్కాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు సాగవు

- బిఆర్ఎస్ పై టీడీపీ నేత కనుకుంట్ల కుమార్ ఆగ్రహం



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) మాజీ సీఎం కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు పనికట్టుకొని బనకచర్లను ముందు ఉంచి ప్రాంతీయ విబేధాలు సృష్టించి భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీని తెలంగాణలో ఎదగకుండా ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో టీడీపీ కొత్తగూడెం నియోజకవర్గం కన్వీనర్, బీసీ నేత కనుకుంట్ల కుమార్ పేర్కొన్నారు. టీడీపీ నాయకులు, గ్రామస్థాయి నుంచి సమావేశలు ఏర్పాటు చేసి బిఆర్ఎస్ నాయకులు చేసే తప్పుడు ప్రచారాలను, స్వార్ధంతో చేసే మోసపూరిత ప్రసంగాలని, ప్రజలకు వివరించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతేగాక బనకచర్లపై రెండు రాష్ట్రల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలించి నిర్ణయం విలువరించి తరువాత ఎవరికీ అందవలిసిన వాటా వారికీ రాని నాడు మాట్లాడాలి తప్ప ప్రతి రోజు చెప్పిన అంశం మీద పలుమార్లు అబద్ధం ఆడడం కెసిఆర్ కుటుంబనికి అలవాటుగా మారిందని ఆరోపించారు. ఆనాడు తెలంగాణ బిల్లుకు వ్యతిరేకంగా ప్లేకార్డు ప్రదర్శన చేసిన వ్యక్తులు మిత్రులు అయ్యారని, కెసిఆర్ కు టికెట్ ఇచ్చి గతంలో తెరాసకి ఓట్లు వేయించిన పార్టీ శత్రువు అయిందన్నారు. మహబూబ్ నగర్ ఎంపీగా కెసిఆర్ కు తెలుగుదేశం పార్టీ ఓట్లు వెయ్యడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో అన్ని స్థాయి నాయకులు బిఆర్ఎస్ నాయకుల మోసాలను ప్రజలకు వివరిచాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చుంచుపల్లి మండల కన్వీనర్ మన్నేపల్లి కోటయ్య, సుజాతానగర్ మండల కన్వీనర్, ఎండీ అక్బర్ పాషా, కొత్తగూడెం పట్టణ నాయకులు బాసీత్ ఖాన్, విజయ్, వేణు, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య స్ఫూర్తి ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- భాజపా జిల్లా నాయకులు : అనుమల్ల చంద్రమౌళి



**కరీంనగర్,(ప్రశ్న న్యూస్)** జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు అనుమల్ల చంద్రమౌళి శనివారం ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు."పింగళి వెంకయ్య భారత జాతికి గర్వకారణం.ఆయన రూపొందించిన త్రివర్ణ పతాకం నేడు దేశ గౌరవానికి ప్రతీకగా ఎగురుతోంది.స్వాతంత్ర్య సమరంలో ఆయన చేసిన కృషి ఎప్పటికీ మర్చిపోలేనిది. యువత ఆయన జీవితం, సేవలను ఆదర్శంగా తీసుకోవాలి," అని,కేంద్ర ప్రభుత్వం పింగళి వెంకయ్య జ్ఞాపకార్థం అనేక కార్యక్రమాలు చేపట్టిందని,అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయనకు తగిన గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## వేములవాడలో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యకు నాంది

- ఉచిత ఆన్లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో అనకాడమీ ఆన్లైన్ డిజిటల్ ఎడ్యుకేషన్ తరగతులను గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది" అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారంతో అన్ని పాఠశాలలకు విస్తరించడం శుభపరిణామమని పేర్కొన్నారు.

### ఐఐటి, నీట్, జేఈఈకి ప్రత్యేక శిక్షణ

ఈ కార్యక్రమంలో భాగంగా ఐఐటి ఫౌండేషన్, నీట్, జేఈఈ వంటి పరీక్షలకు ఆన్లైన్ శిక్షణ అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దేశంలోని ప్రతిష్టాత్మక సంస్థలైన ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్ లాంటి సంస్థలలో పనిచేస్తున్న నిపుణులు ఈ శిక్షణలో భాగస్వాములు అవుతున్నారని వివరించారు.

### ఉపాధ్యాయుల అంకితభావం - విద్యార్థుల క్రమశిక్షణ అవసరం

విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతిరోజు పాఠ్యాంశాలను సమర్థవంతంగా బోధించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరిస్తే భవిష్యత్తులో ప్రతిష్టాత్మక సంస్థల్లో స్థానాలు సంపాదించాలని సూచించారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించేలా అధికారులను ఆది శ్రీనివాస్ ఆదేశించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించండి: ఎర్రం శ్రీనివాస్



**ఉప్పల్ ( ప్రశ్న న్యూస్)** ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోసుల విజయకుమార్, కిరణ్ కుమార్ వినతి అందించారు.ఈ సందర్భంగా ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ రామంతపూర్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు చిన్న చెరువు నందు ఆట స్థలం ఏర్పాటు చేయాలని తరగతి గదులను పెంచాలని మండల ప్రాథమిక పాఠశాల ఇందిరానగర్, ప్రగతి నగర్ లో స్కూలు భవనానికి అదనపు గదులను నిర్మించి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని రోడ్ల పై మురుగు నీరు కొన్ని నెలలుగా ప్రవహిస్తుందని, సమస్య ను వెంటనే పరిష్కరించాలని, అలీ కేఫ్ నుండి నాగోల్ మెట్రో స్టేషన్ వరకు సర్వీస్ రోడ్డు ను త్వరితగతిన పూర్తి చేయాలని అంతర్గత కాలనీలకు ఆర్టీసీ సౌకర్యం పునరుద్ధరించాలని చిన్న చెరువు చుట్టూ పూర్తి స్థాయిలో కంచ నిర్మాణం ఏర్పాటు చేసి చెరువులోకి వర్షపు నీరు మాత్రమే వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న వాకింగ్ ట్రాక్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అంతర్గత ప్రధాన రోడ్లపై అక్రమ వాహనాల పార్కింగ్ చేయడం వల్ల వచ్చిపోయే ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని వర్షము పడినప్పుడు రోడ్లపై నీరు నిలవడం ద్వారా ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని, మున్సిపల్ అధికారులకు సమస్యల పై ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని, అలీ కేఫ్ నుండి నాగోల్ మెట్రో స్టేషన్ కి వెళ్లి రోడ్డు మార్గంలో వర్షం పడినప్పుడు నీరు నిలవడం ద్వారా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సమస్యలకు పరిష్కారం కనుక్కోవాలని అధికారులు ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై స్పందించే విధంగా చూడాలని సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని వినతి పత్రాన్ని సమర్పించామని తెలిపారు.

## కృష్ణవేణి స్కూల్స్‌లో కమ్యూనిటీ హెల్పర్స్ ప్రోగ్రామ్ సందడి

- సమాజంలో ప్రతీ వృత్తి అవసరం
- కెటిఎస్ డైరెక్టర్ : సన్నిధి వేంకటకృష్ణ
- ఆకట్టున్న విద్యార్థుల వివిధ వృత్తుల వేషధారణలు




**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సరస్వతి బ్లాక్ లో "కమ్యూనిటీ హెల్పర్స్ ప్రోగ్రాం" ను శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ వృత్తుల ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ, "ప్రతీ వృత్తి సమాజానికి అవసరం. వైద్యులు ప్రాణాలను కాపాడతారు, పోలీస్‌లు భద్రత కల్పిస్తారు, అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలను రక్షిస్తారు, అలాగే ప్రతి వృత్తి సమాజానికి తమ వంతు సేవ అందిస్తుంది. మీరు కూడా భవిష్యత్తులో ఏ వృత్తి చేసినా సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలి" అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు వివిధ వృత్తుల వేషధారణలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొని ఈవెంట్ ను విజయవంతం చేశారు.

# బోయిన్ పల్లి మార్కెట్లో లైన్స్‌తో నైయా బిజినెస్ రూల్స్.?

## - గీతలతో రాతలు మారుతాయా ? కొత్త రూల్స్ వ్యాపారం పెంచేనా.?

## - ఆర్నెళ్ల క్రితం ఆలోచన నిన్న ఆచరణ.గీతదాటితే రెడ్ లైట్ పడుతుంది

## - ఐడియా అధికారులదా, ఇతరులదా.? లైన్ పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

## - పసుపు ఎరుపెక్కక ముందే మార్కెట్లో మంతనాలు మొదలైనాయి



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్‌లో అధికారులు నయా రూల్స్ అమలు చేస్తున్నారు.బోయిన్‌దపల్లి మార్కెట్ సుమారు 20 ఎకరాల 21 గుంటల విస్తీర్ణంలో వ్యాపించి ఉంది.వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు 2001 డిసెంబర్ 20 న 174 లాట్రి పద్దతిలో లైసెన్స్ లు అందజేశారు.ప్రస్తుతం బోయిన్ పల్లి మార్కెట్ లో కూరగాయల దిగుమతి వివిధ రాష్ట్రాల నుంచి ఇరవై ఆరు వేల టన్నుల కూరగాయలు ప్రతి రోజూ మార్కెట్ కి తరలివస్తున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు ఏటా పదుమూడు కోట్ల రూపాయలు మార్కెటింగ్ శాఖ ఖాతాలో జమ అవుతుంది.ఈ నేపథ్యంలో ప్రతి పక్షం రోజుల ఒకసారి వచ్చే "అమావాస్య"ముందు రోజు "డబల్ మార్కెట్" జరగడం ఆనవాయితీగా వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి.అదిగాక నగరంలో ఉన్న మరో రెండు పెద్ద మార్కెట్లు అనివార్య కారణాల




వల్ల ముసి వేస్తే బోయిన్ పల్లి మార్కెట్‌కు ఖరీదు దారులు లైన్ పెరిగి ఇసుక వేస్తే పట్టనంత జనం రాకపోకలు పెరగడంతో ట్రాఫిక్ జామ్ అయ్యి అధికారులకు తలకు మించిన భారంగా మారిందని చెప్పకనే చెబుతున్నాయి కొన్ని సంఘటనలు.విశ్వసనీయ సమాచారం మేరకు గత కొంత కాలం క్రితం ఏఎంసీ అధికారులు మార్కెట్లో గ్రౌండ్ వివిధ కారణాల వల్ల అన్యాక్రాంతం అవుతున్న నేపథ్యంలో ఎవరికి కేటాయించిన దుకాణం ముందు వారికి సరిపడా స్థలం కేటాయిస్తూ పసుపు గీతలతో హెచ్చరిస్తున్నారు.ఒక వేళ ఎవరైనా ఎల్లో లైన్ దాటితే రెడ్ పడుతుంది అని చెప్పకనే చెబుతున్నారు లైన్స్ గీసి.కానీ బోయిన్ పల్లి మార్కెట్ లో మాత్రం పసుపు లైన్ తో హెచ్చరిస్తే ఎరుపెక్కిపోతామని మనసులో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మార్కెట్ వర్గాలు. కొందరు అయితే చేసేది మంచో చెడో కానీ ఫలితాలు మాత్రం శూన్యం అని ఎద్దేవా చేస్తున్నారు.మరి కొందరు అయితే అసలు మార్కెట్ లో మౌళిక సదుపాయాల కల్పనలో అధికారులు ఏమాత్రం ఫోకస్ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.ఊరి నుంచి రైతు మార్కెట్ కి వస్తే తాగడానికి కొష్కడు నీళ్లు లేవు,ఇద మార్కెట్ దుస్థితి.ఆసామి అవస్థలు వర్ణనాతీతం అంటున్నారు మార్కెట్ కమీషన్ దార్లు.రోడ్లు పరిస్థితి చూస్తే నిత్యం బోయిన్ పల్లి మార్కెట్ కు తరలి వస్తున్న పదిహేడు రాష్ట్రాల భారీ వాహనాల డ్రైవర్లను అడిగితే వాళ్లే చెబుతారు. దొమల విషయానికి వస్తే ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అంటున్నారు కమీషన్ ఏజెంట్లు.ఆరు దాటితే ఆవలీంచావో అంతే సంగతులు ? సుమారు ఆరు నుంచి లెక్కకు మించిన దొమలు కొండ నాలికపై కొట్టుమిట్టాడుతున్న సంఘటనలు లేక పోలేవు. ఇంత పెద్ద మార్కెట్లో ఉచ్చల కంపుతో కడుపు తిప్పుతూ తైయితక్కలాడుతుంది నాభి. ముందు చూస్తే ఆసామి మాల్, వెనక చూస్తే కంపు,పైన చూస్తే పైకప్పు ఎప్పుడు పడుతుందో భయం గుప్పెట్లో బతుకుతున్న కమీషన్ దార్లు.ఇప్పటికైనా మార్కెట్ గ్రౌండ్లో కూర్చిలు వేసుకొని గీతలు గీయడం మానేసి.కమీషన్ ఏజెంట్ల తలరాతలు మార్చే ఆలోచన చేయాలని మార్కెట్ వర్గాలు డిమాండ్ చేస్తున్నారు.ఇంతకి గీతల వెనుక గొతులు తీస్తుంది ఎవరు?ఈ విషయం పై త్వరలో "ఆర్టీఐ"కింద సమాచారం అడుగుతానని మార్కెట్లో ఓ కీలకమైన కమీషన్ ఏజెంట్ల్ తెలిపారు. బోయిన్ పల్లి మార్కెట్ గీతల లోల్లీ కాపోండ్ దాటాక ముందే అధికారులు ఏం నిర్ణయం తీసుకుంటారో ఎదురు చూడాల్సిందే.

# బిజెపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా: మామిడి వెంకట్ రెడ్డి

## - బీసీలకు ప్రాధాన్యత ఇవ్వని బీజేపీ పార్టీ
## - పార్టీని నమ్ముకున్న వాళ్లకు ప్రాధాన్యత ఇవ్వరా



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రామిడి వెంకట్ రెడ్డి బిజెపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి పార్టీలో బీసీలను ఎదగనీయకుండా రాజకీయంగా కుట్రలు చేస్తున్నారని, బిజెపి పార్టీ సీనియర్ నాయకుల కనుసైగల్లో రాజకీయాలు చేస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన బిజెపి తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులుగా బీసీని నియమించకపోవడంతో మనస్థాపానికి గురై బిజెపి పార్టీలో బీసీలకు తగిన గుర్తింపు లేదని అగ్రవర్ణాల బిడ్డనైన నేను బీసీ నాయకులను రాజకీయ పదవులు రాకుండా బిజెపి పార్టీలో కుట్రలు చేస్తున్నారని పార్టీని నమ్ముకుని పార్టీకి సేవ చేసిన నాలాంటి ఎంతోమంది కార్యకర్తలు మనస్థాపానికి గురవుతున్నారని భారత దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు స్థానమైన మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుంచి పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మెజార్టీ తో విజయం సాధించిన ఈటెల రాజేందర్ కు భారతీయ జనతా పార్టీ పగ్గాలు కట్టబెడతారని కార్యకర్తలు ప్రజలందరూ భావించిన కొంతమంది రాజకీయ నాయకుల కుట్రలకు బీసీ నాయకులు బలవుతున్నారని బిజెపి పార్టీలో బీసీలకు గుర్తింపు లేదని మనస్థాపానికి గురై బిజెపి పార్టీకి రాజీనామా చేశానని తెలిపారు. 42% బీసీల వాట కై పోరాడుతున్న కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి లో పెద్ద ఎత్తున కార్యకర్తలతో త్వరలో చెరుతనని ఈ సందర్భంగా తెలిపారు. బీసీలకు పార్టీని నమ్ముకుని ఉన్న బీసీ నాయకుల్లారా ఒక్కసారి బిజెపి పార్టీ చేస్తున్న కుట్రల గురించి ఆలోచించవలసిన సమయం ఆసన్నమైందని బీసీలకు తగిన గుర్తింపు ఇవ్వకుండా కొంతమంది రాజకీయ నాయకుల మాటలు విని బిజెపి పార్టీని తెలంగాణలో బలపడకుండా చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.

## ప్రజా ప్రభుత్వం ప్రతి నిరుపేదకు
# సంక్షేమ ఫలాలు అందిస్తుంది

### - బొల్లారం మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు : ఇరువాల మల్లేశం
### - బొల్లారం గ్రామంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందజేత



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం గ్రామంలో శనివారం వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఆదేశాల మేరకు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరువాల మల్లేశం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన ప్రతీ నిరుపేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలను అందిస్తుందని, వేములవాడ నియోజకవర్గం సంక్షేమాభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ పని చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కైలాసం, నారాయణ, మురుగం అనిల్, తరిగొప్పుల గోవర్ధన్, లక్కె దేవయ్య,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ కాంగ్రెస్ లీగల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న
# వేములవాడ లీగల్ టీం

### - కాన్ఫరెన్స్లో ప్రసంగించిన రాహుల్, కర్గే, రేవంత్ రెడ్డి



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శనివారం నిర్వహించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ లీగల్ సదస్సులో వేములవాడ లీగల్ సెల్ టీం సభ్యులు వోద్యారపు వేణు కుమార్, బీమా మహేష్ బాబు,కోయల్కార్ శశి కుమార్, జట్టి శేఖర్, భగవాన్ పాల్గొన్నారు.

**"రాజ్యాంగంపై సవాళ్లు - దృక్పథాలు, పరిష్కారాలు"**

అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్దరామయ్య, సీనియర్ నేతలు పి. చిదంబరం, అభిషేక్ మనుసింఘ్వి, డీకే శివకుమార్, అశోక్ గెహలాట్, రేణుకా చౌదరి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితర జాతీయ నాయకులు పాల్గొని ప్రసంగించారు.వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన లీగల్ టీంలతో కలిసి వేములవాడ లీగల్ సెల్ ప్రతినిధులు సదస్సులో చర్చల్లో పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,మీడియా మిత్రులు శ్రీరాముల శ్రీధర్, రవి తండ్రి శ్రీరాముల గోపాల్ వర్ధంతి సందర్భంగా,వీరి సహకారంతో శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ మాట్లాడుతూ, "సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని" తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు మహేష్‌తో పాటు పసుల శ్రీనివాస్,తదితర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లి లక్ష్మి వర్ధంతి సందర్భంగా
# విద్యార్థులకు నోటుబుక్స్,పెన్నుల పంపిణీ

### - దాత :తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండలం,నీలోజిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి లక్ష్మి 3వ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని లక్ష్మి కుమారుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ స్మారకంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేయడం ఆనవాయితీగా కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగంపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్లక్ష్యం

### - ఏ.ఐ.ఎస్.బి రాష్ట కన్వీనర్ : హకీమ్ నవీద్ ఆగ్రహం
### - జిల్లా ప్రథమ సమావేశం... జిల్లా నూతన కమిటీ ఏర్పాటు




**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడలోని ఏ.ఐ.ఎస్.బి కార్యాలయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా తొలి మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభను జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ విద్యారంగంపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా హకీమ్ నవీద్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైంది. ప్రజా ప్రతినిధులు తమ వేతనాలు సకాలంలో తీసుకుంటూ విద్యార్థుల హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని, విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేసి విద్య సమస్యలను పరిష్కరించాలని హకీమ్ నవీద్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మహాసభలో రాజన్న సిరిసిల్ల జిల్లా కొత్త ఏ.ఐ.ఎస్.బి కమిటీని ఎన్నుకున్నారు. బోయిని వేణు అధ్యక్షుడిగా, తాళ్లపల్లి గణేష్ ప్రధాన కార్యదర్శిగా, సాయిరామ్, అనిల్ ఉపాధ్యక్షులుగా, సాయి అక్షిత్, సురేష్ బాబు కార్యదర్శులుగా, రాకేష్ కోశాధికారిగా, కమలాకర్, విద్యాసాగర్, మహేష్ కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ తోపాటుగా,తదితరులు పాల్గొన్నారు.

# సత్యం..అహింసలకు చిహ్నంగా పింగళి వెంకయ్య త్రివర్ణ పతాకం రూపకల్పన

### - న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు : విక్కుర్తి లక్ష్మీ నారాయణ
### - ఘనంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 149వ జయంతి వేడుకలు




**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 149వ జయంతిని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ %-% 1876లో కృష్ణా జిల్లా భట్లపెనుమర్రులో జన్మించిన వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపకల్పన చేసి 1921లో విజయవాడలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో గాంధీ అధ్యక్షతన ఆమోదింపజేశారని, తరువాత నెహ్రూ సూచన మేరకు రాట్నం స్థానంలో అశోక చక్రం చేర్చారని తెలిపారు. వెంకయ్య దేశభక్తుడు, జియాలజిస్ట్, రచయితగా కీర్తి పొందారని, ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588